Reg. No. M 1111

సంపుటం 46 సంచిక 222

ఆంధ్రపత్రిక

FOUNDER DESOLI ARAKA K. NAGESWA A A

THE ANDHRA PATRIKA - MADRAS

సోమవారం 22-2-1960

4 పుటలు 7 నయాపైసలు

ఆంధ్రపత్రిక
చందా వివరములు: దినపత్రిక
(ఆదివారం సంచికతో సహా)

	రు. న.పై.		రు. న.పై.
సంవత్సరం కంటా	28 00	3 మాసముల కంటా	7 00
6 మాసముల కంటా	14 00	నెల కంటా పోస్టుద్వారా	2 50

నెలకంటా ఆఫీసునకుగాని ఏజంటునకుగాని శాశ్వతంగా 2 40
విక్రయప్రతి పొడవుదాల్లో 0.07న.పై ఆదివారం దినపత్రిక 0 18
మేనేజరు, ఆంధ్రపత్రిక, మద్రాసు-1.

2 GOOD LIFCO BOOKS!

లిటిల్ లిఫ్‌కో డిక్షనరీ (ఇంగ్లీష్-ఇంగ్లీష్-తెలుగు)
• 628 పేజీలు
• వెల రు. 3.50
• పోస్టుద్వారా రు. 4.65

లిఫ్‌కో ఆంగ్ల స్వబోధిని (తెలుగులో)
• 504 పేజీలు
• వెల రు. 3.00
• పోస్టుద్వారా రు. 4.00

LIFCO, Madras-17; Damodaram & Co., Appah Bldgs., Madras-1; Venkatrama & Co., Vijayawada & Branches; and Higginbothams, Rly. Stalls.

320854

కేరళలో కాంగ్రెస్ ప్రజాసోషలిస్టుపార్టీలతోనే మిశ్రమ ప్రభుత్వం

తమకు మంత్రిపదవి అక్కర్లేదని ముస్లింలీగ్ ప్రకటన

తానుపిల్లెకు ముఖ్యమంత్రిత్వం

నిర్నిబంధంగా ప్రభుత్వాన్ని బలపరుస్తామని శ్రీ సీతీసాహెబ్ హామీ

తిరువనంతపురం, ఫిబ్రవరి 21: మంత్రివర్గంలో తమకు స్థానం అక్కరలేదనీ, కాంగ్రెసూ, ప్రజాసోషలిస్టుపార్టీకలిసి ఏర్పాటుచేసే మంత్రివర్గాన్ని తాము బలపరుస్తారనీ కేరళ శాసనసభలో ముస్లింలీగు నాయకుడు శ్రీ కే. ఎం. సీతీసాహెబ్ నేడు ప్రకటించారు.

దీనితో మంత్రివర్గం ఏర్పాటుకానికి వుండిన ప్రతిబంధకం తొలగిపోయినట్లు రాజకీయజ్ఞులు భావిస్తున్నారు.

తమ నిర్ణయాన్ని శ్రీ యు ఎన్. ధేబార్‌కూ, శ్రీ పట్టం తానూ పిళ్ళైకు తెలిసినట్లు శ్రీ సీతీసాహెబ్ చెప్పారు. కాంగ్రెస్-ప్రజాసోషలిస్టు ప్రభుత్వాన్ని చేపరకుండా బలపర్చటానికి ఒప్పుకొంటున్నాము; అని ఆయన అన్నారు.

ఈ రాష్ట్రంలోని ప్రస్తుత పరిణామాలలో ఈ శిథిలాల మిశ్రమ ప్రభుత్వం ఏర్పడటంకంటే మేము భావించాం. కాని చేతి పరిస్థితిని బట్టి కాంగ్రెస్-ప్రజాసోషలిస్టు ప్రభుత్వం ఏర్పాటుకు అడ్డం రాకూడదని నిశ్చయించుకొన్నాము. లీగు ప్రతినిధులము నేను ఫదకుం శ్రీ ధేబరీ నూ, శ్రీ తానుపిళ్ళెను కలుసుకొన్నాము. కాంగ్రెస్‌తో కలిసి మంత్రివర్గం ఏర్పాటుచేయుటలపించగా మేము శ్రీ తానూపిళ్ళెను కోరాము.—అని శ్రీ సీతీ సాహెబ్ అన్నారు.

మంత్రివర్గ విస్తరణం సందర్భంలో ఇతరపార్టీలతో సంప్రతింపులు జరిగించటానికి ప్రజాసోషలిస్టుపార్టీ కిషికు కార్యవర్గం నియమించిన అయిదుగురు సభ్యుల సంఘంలో ఒకరైన శ్రీ కె. టి. మీనన్ నేడుదియాలో ఇక్కడికి వచ్చారు. ఆయనకూడా ముస్లింలీగు నాయకులతో సంభాషణలు జరిపారు.

తిరువాంకూరు శ్రీ మీనన్ పత్రికల వారితో మాట్లాడుతూ, ముస్లింలీగు తిరంబిలు తాను ఇవతల వుండటానికి సిద్ధపడింది కమక ఇక ప్రజాసోషలిస్టు పార్టీ కాంగ్రెస్ వారితో మిశ్రమ ప్రభుత్వంలో చేరటానికి ఆటంకం కేమీ లేదన్నారు. ఈ సమస్య ఇట్లా పరిష్కారం కావటం సంతోషకరమే యిదా, ముస్లింలీగు మంత్రివర్గంలో స్థానమివ్వకపోవటం తమకు కష్టంగా వున్నదన్నారు.

ఈ మూడుపార్టీల కూడనపరిపక్షాలు నేడు జరుగుతున్నాయి. అనంతరం వారితో పత్రికలవల్ల వెల్లడవచ్చు

మౌంట్‌బాటెన్ సతీమృతి

నిద్రలోనే శాశ్వతంగా కన్నుమూత

రెడ్‌క్రాస్ మన్ననలు పొందిన బ్రిటిష్ మహిళ

సింగపూర్, ఫిబ్రవరి 21:- బ్రిటిష్ రక్షణసలహాదారు లార్డ్ మౌంట్ బాటెన్ సతీమణి బ్రిటిష్ ఉత్తరబోర్నియో రాజధాని అయిన జెస్సెల్టన్‌లో గత రాత్రి నిద్రలోనే పరమపదించినట్లు ఇక్కడి బ్రిటిష్ కమిషనర్ కార్యాలయ ప్రతినిధి ఒకరు తెలియజేశారు. ఈమె వయస్సు 58 సంవత్సరాలు.

కాందిశీకుల సముద్రరణ, క్షత గాత్రులకు సహాయంవంటి కార్యక్రమాలలోను, గరల్ గైడ్సు ఉద్యమంలోను ఈమె ప్రముఖ పాత్ర వహించింది. వివిధదేశాల రెడ్‌క్రాస్ సంస్థలు ఈమె సేవకు ప్రశంసాచిహ్నంగా పతకాలు బహూకరించినవి.

మౌంట్‌బాటెన్ సతీమణి ఈనెలజాన్ జెస్సెల్టనునుంచి సింగపూర్‌కు రావలసి వున్నది. గతరాత్రి నిద్రలో మూసిన కన్నుమళ్ళీ తిరిగి తెరవలేదు.

లేడీ మౌంట్‌బాటెన్ ఫిబ్రవరి 17 నుంచి బోర్నియోలో వుంటున్నది. పెయింట్ జాన్స్ అండ్ బ్లైండ్ గైడ్ స్థానిక యూనిట్‌లను ఆమె పరీక్షిస్తూ వున్నది. 1942 నుంచి ప్రత్యేక ఆమె ప్రధానాధికారిణిగానూ.

లార్డ్ మౌంట్ బాటెన్ పుట్టిన రోజు 5 సంధియా ఆగస్టు 1901 నవంబర్ 28 న జేదీన జన్మించింది 1922 లో బ్రిటిష్ నౌకాదళానికి చెందిన రాజకుటుంబీకుడు లెఫ్టినెంట్ లూయీ మౌంట్‌బాటెన్‌ను పరిణయమాడింది మిగిలి ఇద్దరు అమ్మాయిలు. 1947 లో లార్డ్ మౌంట్‌బాటెన్ భారతదేశ వైస్రాయిగా వుండి స్వాతంత్ర్యపథ కార్యక్రమానికి దోహదమిచ్చారు.

మౌంట్‌బాటెన్ పతీమణి 1939 నుంచి పెయింట్ జాన్ అండ్ బ్లైండ్ శాఖలో పాల్గొంటున్నది. ఈ సంస్థ వర్కింగ్ కౌన్సిల్ సభ్యురాలు, డిప్యూటీ చీఫ్ కమిషనర్ కమాండెంట్ పదవిని 1942 లో అధిష్ఠించింది.

భారతదేశంతో పన్నిహిత సంబంధం

లార్డ్ మౌంట్ బాటెన్ పతీమణి ప్రధాని నెహ్రూకు మిత్రురాలైంది. 1958లో నెహ్రూకు అయిన అత్యంతస్నేహం చూచి, పశ్చిమ ఆసియా రక్షణ వ్యవస్థలో భారత్ చేరేందుకు నెహ్రూను ఒప్పించడానికి ఈమె సహాయపడుతున్నదని వార్తలు వచ్చాయి. పార్లమెంటులో కమ్యూనిస్టు పక్షాలు విమర్శించారు.



నెల్లూరుజిల్లా శ్రీహరికోటలో యానాదిస్త్రీలలో ఉత్తమసేవకురాలికి గవర్నర్ శ్రీ భీమసేన్ నిచార్ వస్త్రాలు బహుమతిగా ఇచ్చారు.

రాష్ట్రస్థాయిలో స్త్రీ విద్యా మండలి

ప్రభుత్వం ఆలోచన

హైదరాబాద్, ఫిబ్రవరి 19: పాఠశాల స్థాయిలో బాలికలకు కేంద్రం ఏర్పాటుచేసిన పథకాలలో యువతులకు విద్యనుగురించి ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో స్త్రీ విద్యా మండలిని నెలకొల్పటానికి ఆలోచన చేస్తున్నట్లు విద్యామంత్రి ఇవాళ శాసనసభలో ప్రకటించారు.

శ్రీమతి లక్ష్మీ కాంతమ్మ ప్రశ్నకు సమాధానం ఇస్తూ విద్యామంత్రి ఇంకా ఇలా అన్నారు: రాష్ట్రంలో ఇంతవరకు స్త్రీ విద్యను గురించి ప్రస్తుతం వున్న ఏర్పాటుతో సంతృప్తిపడుతోంది. కొత్తగా బట్టి బాలికలకు ఉపకారవేతనాలు కూడా ఇస్తున్నాం. 1959-60 లో ఇంగువనిమిత్తం రాష్ట్రంలో వున్న 30 విద్యామండలాలకు మండలం ఒకటికి 10 వేలు చొప్పున మంజూరు చేశాము.

రైళ్లలో స్త్రీలకు కొత్త రక్షణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: రైళ్లలో అడవారిపై జరిగే దోపిడీలను అరికట్టే లక్ష్యంతో రైలును ఆపే గొలుసునకు అదనంగా ఒక బటనును ఉత్తర రైల్వేవారు ఏర్పాటుచేశారు ఢిల్లీ-లక్నో ఎక్స్‌ప్రెస్, ఢిల్లీ పశ్చిమ్‌కోట్ మెయిల్‌లకు ఈ కొత్తరకం పుష్‌బటన్ ఏర్పరచారు. అది ఎలా పనిచేస్తుందో చూసి మరికొన్ని రైళ్లలో కూడా అట్టి సౌకర్యాలు కలుగచేస్తారు.

పుష్‌బటన్, చేతికి అందే ఎత్తులోనే వుంటుంది. ప్రమాదం సంభవించినప్పుడు నొక్కితే గార్డు గదిలో ఎర్రదీపం వెలుగుతుంది. ఆయన రైలును ఆపకలుగుతాడు. బటన్ నొక్కిన పెట్టె బైట ఎర్ర బిళ్ళ పడుతుంది

రాజమండ్రి ఆర్ట్స్ కళాశాలకు రు 1 లక్ష మంజూరు

శతవార్షికోత్సవాలు ప్రారంభం చేస్తూ శ్రీ సి.డి. దేశముఖ్ ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

రాజమండ్రి, ఫిబ్రవరి 21: విశ్వవిద్యాలయాల ధన సహాయ సంఘం అధ్యక్షుడు శ్రీ సి. డి. దేశముఖ్ నిన్న సాయంత్రం ఈ పట్టణంలోని ప్రభుత్వ కళాశాల శతాబ్ది ఉత్సవాలను ప్రారంభిస్తూ, రు 1 లక్ష విరాళం ప్రకటించారు. ధనసహాయ సంఘం అనుమతికి లోబడి, ఈ ధనాన్ని కళాశాలకు సంబంధించిన ఏ అభివృద్ధి పథకంకోసమైనా వినియోగించుకోవచ్చు.

విశ్వవిద్యాలయాల ధనసహాయ సంఘం ఏదైనా ఒక పథకంకోసం కొంతడబ్బు మంజూరు చేసినప్పుడు సాధారణంగా ఆ యా సంస్థలు స్వయంగా కొంతధనం సేకరించుకోవలసిఉంటుంది. ఇప్పుడు మంజూరయిన ధనానికిమాత్రం అలాంటి నిబంధన ఏమీలేదు ఈ ధనంతో సుమారు 150 మంది విద్యార్థులకు వసతి సదుపాయాల కలిగించేందుకు ఒక వసతిగృహాన్ని నిర్మిస్తారని విశ్వసనీయంగా తెలిసింది. ప్రస్తుత వసతిగృహంలో 100 మంది విద్యార్థులకు వసతిసదుపాయాలుఉన్నాయి కాని, ఇది చాలటంలేదు.

ప్రత్యేకంగా నిర్మించిన బ్రహ్మాండమైన పందిరిలో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి సుమారు 10 వేలమంది ప్రజలు పాల్గొన్నారు. విదేశీయులైన పెక్కుమంది పూర్వవిద్యార్థులు, అధ్యాపకులు హాజరయ్యారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డా॥ వి. ఎస్. కృష్ణ సభకు అధ్యక్షతవహించారు. ప్రారంభోత్సవంతో కార్యక్రమం ప్రారంభమైనది. ప్రస్తుత విద్యార్థిసంఘం అధ్యక్షుడు శ్రీ ఉపేంద్రభాస్కర్ దంపతులకు, అతిథులకు పుష్పగుచ్ఛం బహూకరించారు.

ఉత్సవాలు నిర్విఘ్నంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ కేంద్రమంత్రులు శ్రీయుతులు మొరార్జీదేశాయ్, కె. వి. రెడ్డి, ఎ. కె. సేన్, బి. గోపాల రెడ్డి, బి. వి. కేశ్కర్, బి. ఎన్. శాస్త్రి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు, రాష్ట్రగవర్నరు శ్రీ భీమసేన్ సచార్, కాసవ ఏథి అధ్యక్షుడు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, కాసవ మండలి అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు, రాష్ట్రమంత్రులు శ్రీయుతులు ఎన్. టి. పట్టాభి రామారావు, అల్లూరి సత్యనారాయణరాజు, ఎ. వి. సుబ్బారెడ్డి, కె. వీరయ్యనాయుడు, ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ వి. వి. గిరి, కోనేరు కన్నారావు, శ్రీ బి. రామకృష్ణారావు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె. భీమశంకరం, రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ ప్రభృతులు సందేశాలు పంపారు.

ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ సందేశంలో ఇలా పేర్కొన్నారు: "కళాశాల శతాబ్ది ఉత్సవాలు శ్రీ దేశముఖ్ అధ్యక్షతతో జరుగుతున్నాయని

3 వ పేజీ చూడండి

సంస్థను వదలివెళ్లినవారిని కాంగ్రెస్‌లో చేర్చే ప్రయత్నం

ప్రదేశ్ సంఘాధ్యక్షుని హామీ

హైదరాబాదు ఫిబ్రవరి 21: కాంగ్రెస్ సంస్థ నుంచి వెళ్ళిపోయిన వారందరినీ తిరిగి కాంగ్రెస్‌లో చేర్చడానికి సాయశక్తులా ప్రయత్నిస్తానని నూతన ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నూకల నరోత్తమరెడ్డి ఈ ఉదయం పత్రికా విలేఖరులు సమావేశంలో చెప్పారు.

ఇందుకు కొంతకాలం పట్టవచ్చునే ఇవ ప్రభుత్వాన్ని పరిమించేది లేదని, సంస్థ వదలి వెళ్ళినవారు అనుకూల సమాధానం లేకపోయినా వారిని సంస్థలోకి రప్పించడానికి ప్రయత్నిస్తూనే ఉంటానని ఆయన అన్నారు.

ఈనాడు డా॥ చెన్నారెడ్డి చేరుచెప్పకపోయినా, కాంగ్రెసు వదలిపోయినవారితో కొన్నాళ్ళ బట్టి ఏదో ఒక రకంగా సంప్రదింపులు జరిగాయన్న సంగతి శ్రీ నరోత్తమరెడ్డి కాదనలేదు. సిద్ధాంతి సంబంధమైన భేదాల వల్ల వెళ్ళిపోలేదు గాబట్టి వారందరినీ తిరిగి కాంగ్రెస్‌లో చేరడానికి పెద్ద ఇబ్బందేమీ ఉండదని ఆయన అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ పని, ప్రాంతాలవారీగా ముగురు కార్యదర్శుల సమన్వయ పరిచి చేయడమవుతుందని చెప్పారు మంత్రి వెంకటరాజారావు, సీనియర్ ప్రాంతం. శ్రీ ఎ. బి. రాజు కోస్తాజిల్లాలు, శ్రీ పెమ్మరాజు వెంకటరావు తెలంగాణ, ప్రాంతం వ్యవహారాలు చూస్తారు. ఇలా ప్రాంతీయంగా కాంగ్రెస్ పనిని కేటాయించి నట్లయితే, ప్రజలలో ప్రాంతీయ భేదాలకు అవకాశం ఉండదని అన్నారు.

ఈ ముగురు కార్యదర్శులు అవసరమైనప్పుడు వీరి సహాయంలో తమపని వాగించుకుపోగలమని అంటూ, శ్రీ మంత్రి వెంకటరాజు కార్యదర్శులలో ఒకరుగా ఉండటానికి అంగీకరించి నందుకు సంతోషంగా ఉందన్నారు.

ఆటం బాంబుప్రయోగుడు మార్సి స్కేన్ మృతి

చికాగో, ఫిబ్రవరి 21, అటం బాంబును కనిపెట్టడంలో తోడ్పడిన అణుప్రయోగశాస్త్రజ్ఞుడు డా॥ మార్సి స్కేన్ నిన్న ఉదయం నన్నపోయాడు. చాలా కాలం నుంచి ఈయన గుండెజబ్బుతో బాధపడుతున్నాడు వయస్సు 57 సం.

భాయీ సాబ్

"ఆహార ధాన్యాల ధరలు గురించి భయపడకు. మరో ఐదేళ్లు ఓపిక పట్టావంటే మూడో ప్రణాళిక అయిరు కల్లా తగ్గిపోతాయి."

బొంబాయి రాష్ట్ర విభజన

ఆస్తిపాస్తుల పంపిణీకి పంత్ మధ్యవర్తిత్వం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: బొంబాయి రాష్ట్ర విభజన సందర్భంలో ఆస్తిపాస్తుల పంపిణీని శ్రీ గోవింద వల్లభ్ పంత్ మధ్యవర్తి నిర్ణయానికి వదిలివేసినట్లు తెలిసింది.

ఈ విషయమై రుది సంప్రతింపులు వచ్చేవారం యిక్కడ జరగబోతున్నాయి. బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ దేవాన్, ఆర్థిక మంత్రి శ్రీ దేవరాజ్ మెహతా రేపు ఇక్కడికి వస్తున్నారు.

బొంబాయి గవర్నరు ఇవ్వాళే కొత్త రాష్ట్రాల రాజధానులకు నిర్దేశించిన స్థలాలు ప్రభుత్వానికి సరియైన మార్కెటు సరఫరాకు లభించేటట్లు చేయటానికి వీలుగా ఒక ఆర్డినెన్సు జారీ చేశారు.

టర్కీ, ఇరాన్, పాకిస్తాన్‌లకు ఉమ్మడిగా 'కస్టమ్స్' సమాఖ్య

మూడురాజ్యాల అధినేతల ఆలోచన

కరాచీ ఫిబ్రవరి 20: ఇరాన్ రాజు, టర్కీ అధ్యక్షుడు పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ ఆయూబ్ ఖాన్ తమ మూడు దేశాలకు కలిపి, ఉమ్మడి మార్కెట్ కాకపోయినా ఒకరకం కస్టమ్స్ యూనియన్‌ను ఏర్పాటు చేసుకోవాలని ఆలోచిస్తున్నట్లు తెలిసింది.

ఇరాన్ రాజు, టర్కీ అధ్యక్షుడు ఒక వారంపాటు పాకిస్తాన్‌లో గడపడానికి వచ్చారు. వారిరువురితోనూ, పాకిస్తాన్ అధ్యక్షుడు గంటకొద్దీగా రహస్యమంగా చర్చలు జరిపినట్లు అధికార వర్గాలవారు చెప్పారు.

ఉమ్మడిమార్కెట్, లేదా కస్టమ్స్ యూనియన్ ఏర్పాటు చేసుకోడానికి ఇరాన్ పాకిస్తాన్‌లు సుముఖంగా వున్నట్లు, అఫ్ఘానిస్తాన్‌కూడా ఇందులో చేరవచ్చని ఈ వర్గాలవారంటున్నారు.

సెంటో (జనకట్టి బాగ్దాద్ కూటమి) లోని మూడు ముస్లింరాజ్యాలు-ఇరాన్, పాకిస్తాన్, టర్కీలు అధిపతులు-రహస్యమైనవి కాకపోతే సంబంధాలు టి. ఇరుకుటుంబాలవి విధానాలు ఎట్లా ఉండాలి అనే విషయం చర్చించారు. ప్రాచ్యేతర దేశాల అధ్యక్షులు సమావేశం. వైస్ చీఫ్ తిరుగుప్రయాణంలో అఫ్ఘనిస్తాన్ సందర్శనం ఈ దేశాలకు వాటిని గురించి కూడా ఈ ముగ్గురు చర్చించినట్లు తెలిసింది. ఈ సమావేశాలలో సందర్భంలో టర్కీ విదేశాంగ మంత్రి ఫతిన్‌జోర్లు పాకిస్తాన్ విదేశాంగ మంత్రి మంజూరుఖాదిరీ ఆర్థికమంత్రి పోయిలీలు హాజరుగా ఉన్నారు.

చైనాకు నేపాల్ ప్రధాని ప్రయాణం

ఖాట్మండు, ఫిబ్రవరి 20: నేపాల్ ప్రధానమంత్రి శ్రీ బి. పి. కొయిరాలా, మార్చి 6, 7 తేదీలలో చైనా వెడుతున్నారు. ఇదివరకటి కార్యక్రమం ప్రకారం ఆయన మార్చి 20 న చైనాకు వెళ్ళవలసి ఉంది. ఈలోగా సోవియట్ ప్రభుత్వం ఆయనను రష్యా రావలసిందిగా ఆహ్వానించడంచేత, కొంచెం ముందుగానే చైనా వెడుతున్నారు.

నిరాయుధీకరణానికి పశ్చిమదేశాల పథకం

బ్రిటన్, అమెరికాల అంగీకారం:

వాషింగ్టన్ చర్చల ఫలితం

వాషింగ్టన్, ఫిబ్రవరి 20: పశ్చిమదేశాల నిరాయుధీకరణ సమావేశం జనీవాలో మార్చి 15 న తేదీని ప్రారంభం కానున్నది. ఆ సమావేశంలో పశ్చిమదేశాలు ప్రతిపాదించిన సంకల్పించిన మూడు అంచెల పథకంలో రెండు అంచెలపై బ్రిటన్, అమెరికాలకు ఏకాభిప్రాయం కుదిరిందని ఇక, డి రాజకీయవర్గాలవారు నేడు చెప్పారు.

బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్, కెనడా. ఇటలీ దేశాల ప్రతినిధులు ఈ సందర్భంలో ఇక్కడి పరిశీలకులుగా వచ్చారు. జనీవా సమావేశంలో ఈ అయిదు రాజ్యాలు పోలెండ్ యూనియన్, పోలెండు, చెకోస్లావేకియా, రుమేనియా, బల్గేరియా పాల్గొంటవి.

అమెరికా, బ్రిటన్ ఆమోదించిన దశలను మరికొన్ని ఇతర పశ్చిమదేశాలు కూడా బలపరచుతున్నవని, ఈ పథకం క్రిందటి ఏడాది సెప్టెంబరు 18 న తేదీని బ్రిటిష్ విదేశాంగమంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్ పార్లమెంటు సభలో ప్రకటించారు. ఈ సమావేశంలో చేపట్టవలసిన అంశాలు మొదటివి రూపేణా తెలుస్తున్నది.

మొదటి దశలో అణ్వస్త్ర పరీక్షలు నిషేధానికి ఒప్పందం జరగకపోవడం, యుద్ధాల తయారీకి అణువు పదార్థాల ఉపయోగం తగ్గించడం, సాయుధ బలాలను తగ్గించడం, పాంపదాయక మైన ఆయుధాలను అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం ఆధ్వర్యంలో ఉంచడం ప్రధాన అంశాలు. ఆయుధాల పోటీతో తలెత్తిన సమస్యల పరిష్కారం. అంతర్జాతీయ పర్యవేక్షక సంస్థ స్వరూపం విధుల నిర్ణయం మరికొన్ని.

ఈ రెండవ దశలో తక్కువ స్థాయిలో క్రింద పాంప్రదాయిక మైన ఆయుధాలను సాయుధ బలాలను తగ్గించడము. అణువు నిర్మూలనానికి ఉపకరించే అణువు పదార్థాల ఉత్పత్తి తగ్గించడము, అంతర్జాతీయ పర్యవేక్షణ సంస్థకు అప్పగించడము, ఆకస్మిక దాడుల నిరోధానికి తగు వ్యవస్థ నెలకొల్పడం, అంతరిక్షాన్ని శాంతియుతమైన ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించటట్లు చూడడం, శాంతి రక్షించడానికి తగు చర్యలు జరిపే కిష్టిసామర్థ్యాలు అంతర్జాతీయ పర్యవేక్షక సంస్థకు చేకూర్చడం జరుగుతుంది.

శీలాయిడ్ ప్రతిపాదనల సమీక్షించి మూడవ దశలో అన్ని రకాల మారణాస్త్రాలను ధ్వంసం చేయడం, పాంప్రదాయక మైన ఆయుధాలను సాయుధ బలాలను పూర్తిగా తగ్గించడం, శాంతిరక్షణ బాధ్యతలు పూర్తిగా నిర్వహించడానికి తగు శక్తివంతమైన అంతర్జాతీయ పర్యవేక్షక సంస్థకు చేకూర్చడం జరుగుతుంది.

ఉరీ, ఇరాన్, పాకిస్తాన్‌లకు ఉమ్మడిగా 'కస్టమ్స్' సమాఖ్య

మూడురాజ్యాల అధినేతల ఆలోచన

కరాచీ ఫిబ్రవరి 20: ఇరాన్ రాజు, టర్కీ అధ్యక్షుడు పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ ఆయూబ్ ఖాన్ తమ మూడు దేశాలకు కలిపి, ఉమ్మడి మార్కెట్ కాకపోయినా ఒకరకం కస్టమ్స్ యూనియన్‌ను ఏర్పాటు చేసుకోవాలని ఆలోచిస్తున్నట్లు తెలిసింది.

ఇరాన్ రాజు, టర్కీ అధ్యక్షుడు ఒక వారంపాటు పాకిస్తాన్‌లో గడపడానికి వచ్చారు. వారిరువురితోనూ, పాకిస్తాన్ అధ్యక్షుడు గంటకొద్దీగా రహస్యమంగా చర్చలు జరిపినట్లు అధికార వర్గాలవారు చెప్పారు.

ఉమ్మడిమార్కెట్, లేదా కస్టమ్స్ యూనియన్ ఏర్పాటు చేసుకోడానికి ఇరాన్ పాకిస్తాన్‌లు సుముఖంగా వున్నట్లు, అఫ్ఘానిస్తాన్‌కూడా ఇందులో చేరవచ్చని ఈ వర్గాలవారంటున్నారు.

సెంటో (జనకట్టి బాగ్దాద్ కూటమి) లోని మూడు ముస్లింరాజ్యాలు-ఇరాన్, పాకిస్తాన్, టర్కీలు అధిపతులు-రహస్యమైనవి కాకపోతే సంబంధాలు టి. ఇరుకుటుంబాలవి విధానాలు ఎట్లా ఉండాలి అనే విషయం చర్చించారు. ప్రాచ్యేతర దేశాల అధ్యక్షులు సమావేశం. వైస్ చీఫ్ తిరుగుప్రయాణంలో అఫ్ఘనిస్తాన్ సందర్శనం ఈ దేశాలకు

మీరు చదవ దగ్గవి

జీవితరహస్యాలు:-ఈపుస్తకంలో మీ దాంపత్యజీవితాన్ని పరిపూర్ణ ఆనందమయం చేసుకోడానికి మీకు కంటపడే తెలుసుకోవలసిన అనేక కొత్తవిరహస్యాలున్నాయి. వెల రు. 3-50.

యువతి:-యువతులను గురించి మీ తెప్పడుకని వినని ఎరగని అనేక మరుతాల విషయాలమయం. వెల రు. 3-50

సంతానం:-దాంపత్య జీవితాన్ని పదుపుతూకూడా సంతాన నిరోధానికి 22 నవీన మార్గాలు. వెల. రు. 3-50.

చిత్రపటములు:- పట్టులు, స్నాలు, తెల మా నెలలు మొదలయిన 200 రకాల పటములను చౌకగా చేసుకొని పద్ధతులు. వెల రూ. 3-50.

ఆత్మజ్ఞానము:-శరీరాంతరం ఆత్మనుగురించి, యిదివరకెవ్వరికీ తెలియనివి; పరిశోధనలు కొత్తగా కనుగొన్న ఆద్భుత విషయాలు. వెల. రు. 2-50.

ఉద్యోగదర్శిని:-మన దేశంలోనల అన్నిరకాల ఉద్యోగాలు, వాటికి కావలసిన అర్హతలు, పొందేమార్గాలు. వెల రూ. 5.

విద్యాదర్శిని:-మనదేశంలో చెప్పే 200 రకాల చదువులు, వాటివల్ల వచ్చే ఉద్యోగాలు, లాభాలు, అవి చెప్పే పోట్లు మొదలయిన సర్వవిద్యావివరాలు వెల రూ. 5.

పైవాటి గురించి ఎ. యస్. మూర్తి M.A., పబ్లిషరుగారు పంపవలసినవారు లేరు. పోస్టు ఖర్చులు ఉచితం. గదనివి పంపరాదు. వెలూరు (ఆంధ్రప్రదేశ్) ఉత్తరం వ్రాస్తే వి. పి. పోస్టుద్వారా మీ యింటికి పంపబడును.

—WASTIK

ది రాయలసీమ మిల్సు లిమిటెడ్

అనంతపురం జిల్లా

నోటీసు

ది రాయలసీమ మిల్సు లిమిటెడ్ కంపెనీ వారి పరుగాలుగల వార్షిక సర్వసభ్య సమావేశము, రాయదుర్గ, అనంతపురం జిల్లా అనంతపురం పండలి రిజిస్టర్డు ఆఫీసులో 1960 మార్చి 24 వ తేదీ గురువారం ఉదయం 11 గంటల (ఐ. టి.) కు, తీర్మానించిన విధంగా పాము చేయబడిన నోటీసులో తెలుపబడిన వివరముల మీద సాధారణ వ్యవహారములు జరగవలసిన. సమావేశము కొనబడినది యింగువెంట నోటీసు యివ్వడమైనది. కంపెనీ వాటాలకూర్చిన పుస్తకములన్నీ కంపెనీ తీర్మానము ప్రకారం, 1960 మార్చి 17 వ తేదీ నుండి 1960 మార్చి 31 వ తేదీ వరకు రెండురోజులు కలిపి మూసివుంచబడును.

బోర్డు ఆజ్ఞతో,

ఆనాని, తే 11-2-60 ది. } కె. రామచంద్రరావు, కంపెనీ సెక్రటరీ, ఎల్. సోమప్ప, సీనియర్ పార్టనర్, మే సెక్రటరీ ఏజెంట్సు.

వ్యాపారానుకూలమైన నివాసి

విజయవాడ, శివాలయంవీధిలో ఒక పెద్ద సాధనుడ్ బిల్ డ్రగ్గిస్టు వెలభించును. నెలకు రు. 175 లు అద్దె. వివరములకు, హైదరాబాద్ పబ్లిసిటి,అఫ్జల్ గంజ్, హైదరాబాద్‌కు వ్రాయగోరడమైనది.

అమ్మకము

డాడ్జి కే ఇడబ్ల్యు బస్సు ఫుల్ ఫార్వర్డ్ గ్రిల్ పెర్మిట్స్ ఇంజను, 44 సీట్లు. ఎఫ్.సి కలదు, మంచి కండిషనులోనున్న బాడీ. డబుల్ టైర్ 8 టన్ను, ఫిట్నెస్ బ్యాక్ కు డిసిలస్ కమిషన్ - మంచి బార్గెనింగ్ కండిషనులోనున్నది. వివరాలకు ఏ. సుబ్బరావు, యిమం, నెం. 6, సుబ్బ మణియం పామ్ కోయిల్ సిఫ్, సుబ్రదాసు-15

టెండరు నోటీసు

సామర్లకోట మున్సిపాలిటికి 1960-61 సంలకు కొత్తగా సిటి స్టేషనరీ మరియు ప్రింటింగు పనులు చేయుటకు తి27-2-60 శుక్రవారం 4 గంటలవరకు నిర్ణీత ఫారములలో సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు అదేరోజు సాయంత్రం 4-30 లకు తెరువబడును. టెండరు ఫారం 1 కి 1 రూ॥ చొ॥ చెల్లించి ఆఫీసునుండి పొందవచ్చును. ప్రింటింగు పనులకు రూ. 25/- మరియు స్టేషనరీ సామాన్లకు రూ. 50/-చొ॥ డిపాజిట్ చెల్లించి, సదరు రసీదు టెండరుకు జత పర్చవలెను. సరియైన లేని టెండర్లు పరిశీలింపబడవు. వివరములు మున్సిపలు ఆఫీసునుండి పొందవచ్చును.

యం. వి. సత్యనారాయణ,
కమీషనర్ ఇన్‌ఛార్జి
సామర్లకోట మున్సిపాలిటీ.

వేలం నోటీసు

ఏలూరుతాలూకా, పెదపాడుపంచాయితీసమితి యాజమాన్యమునగల పెనుమాకలంక పెనమర్లగూడెరేవులో 1-4-60 నుండి 31-3-61 వరకు సుంకముల వసూలుచేసుకొనవచ్చును, ది 26-2-60 శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు శ్రీ పత్రికలోని పత్రంపద్ద పెదపాడు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే బహిరంగముగా వేలము వేయబడును. పాటదారులు, విధులు తెలియజేయు నోటీసులు సమితి ఆఫీసునందు, శ్రీ పత్రికాగ్రామ పత్రంపద్దను, యితర అవసరప్రదేశములందును ప్రచురణచేయబడినవి. సరియైన వివరములు తెలుసుకొన దలచినవారు సమితి ఆఫీసులో పనిచేయు వేళల వచ్చి తెలుసుకొనవచ్చును.

(సం) ము. పల్లంరాజు,
బ్లాక్ డెవలప్‌మెంటుఆఫీసరు పెదపాడు.

టెండరు నోటీసు

కవుటూరు పంచాయితీ, విజయవాడ తాలూకా

ఈ పంచాయితీకి సంబంధించిన యీ క్రింద వివరింపబడిన పనులకు సీలు చేసిన టెండర్లు ది 29-2-60 వ సాయంత్రము 3 గంటలకు తీసుకొనబడును, అదేరోజు సాయంత్రము 4 గంటలకు తెరువబడును. వివరములకు పంచాయితీ ఆఫీసుపని చేయుకాలంలో తెలిసికొనవచ్చును.

	యస్టిమేటు.	డిపాజిటు.
1. మెయిన్‌రోడ్డు మొలుచేయుట	రూ. 1280/-	65/-
2. బొర్రావారి బజారుక్వారీ రబ్బీను వేయుట	820/-	85/-
3. చెరువుకట్టప్రక్క మోలురోడ్డుకు పైడుత్రివ్వుట	170/-	10/-

డిపాజిట్టు చెల్లించిన టెండర్లు మాత్రమే తీసుకొనబడును.

కవుటూరు. 19 2-60. } గుడే తిరుపతిరావు, ప్రెసిడెంటు.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు నెం. 18

డివిజనల్ సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే, విజయవాడవారు యీ క్రింది పనులకు 4-4-1960 తేదీ మ॥ 12 గం॥ వరకు సీలువేసిన టెండర్లు దాఖలు చేయగోరుచున్నారు.

పనుల నెం.	పని వివరము	పని ఎస్టిమేటు సుమారు విలువ	చెల్లించవలసిన బయానా
		రు.	రు.
1.	పామర్రు కోట - పిఠాపురం సేక్షనులమధ్య క్రొత్తగా క్రాసింగ్ సేఫన్ యేర్పాటుచేయుట (అనగా ప్రస్తుతం చంద్రపాలెం హాల్టు)	1,08,645	8,109
2.	తురి - గుల్లిపాడు స్టేషనులమధ్య క్రొత్తగా క్రాసింగ్ స్టేషన్ యేర్పాటు చేయుట	1,26,812	8 789
3.	గుల్లవరం హాల్టు - క్రాసింగ్ స్టేషన్‌గా మార్చుట	1,21 263	8,688
4.	అవకాపల్లి - విజయవాడ డివిజన్ - పుట్ ఒవర్ బ్రిడ్జి, సెకండ్ బూపు, మెయిన్ లైన్ ప్లాట్ ఫారమును పిలెండ్ ప్లాట్ ఫారంగా మార్చుట.	1,01,424	8,048
5.	విజయవాడ డివిజన్ - విజయవాడ పట్నం వారాయణపురంవద్ద 1 వ పైపు నిబ్బంది నివాస గృహములు 40 యూనిట్లు. (డాబా యూనిట్ 81 యూనిట్లు, ఆర్.సి.సి. ఫ్లోరింగ్, ఆర్.సి.సి. రూఫింగ్‌తోను - 8 యూనిట్లు కడపగాతి పైకప్పుతోను) కట్టుటకు	1,04,929	3,148
6.	విజయవాడ డివిజన్ - రాజమండ్రి - ప్రస్తుతమున్న బిల్డింగుపకు మారుగా క్రొత్త హెల్తు యూనిట్ కట్టుట	76,243	2,287

షరా:- 1. టెండరు ఫారములు విక్రయించుటకు ఆఖరు తేది 1-4-1960 మ॥ 8 గంటలు.

2. చీఫ్ కమర్షియల్ మేనేజరు, మద్రాసు లేక డివిజనల్ సేమాపర్ విజయవాడ వారిచే బయానా సొమ్ము తీసికొనుటకు ఆఖరు తేది 2-4-1960 మ॥ 12 గంటలు.

3. చీఫ్ కమర్షియల్ మేనేజరు, మద్రాసు, లేక డివిజనల్ సేమాపర్ విజయవాడ లేక యీ రైల్వేయందు యే సేవను మాస్టరుగా నీ పైపనులలో ఒక్కొక్క పని ఒక్కొక్క టెండరుఫారం ఖరీదు క్రింద రు 10 వంతున కొనితీసికొని పూర్తిగా నింపి దాఖలు చేసి, డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్స్) విజయవాడ, వారి ఆఫీసునుండి టెండరు ఫారములు పొందవచ్చును.

4. టెండరు ఫారములకు చెల్లించిన మొత్తము యే పరిస్థితిలో కూడా వాపసు చేయబడదు. ఇతర వివరములు డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్స్) విజయవాడ, వారి ఆఫీసుకు వ్రాసి తెలిసికొనవచ్చును.

జాతీయ హాకీ పోటీలు:

ఫైనల్ లో సర్వీసెస్: బెంగాల్ పై గెలుపు

రైల్వేలజట్టుచే మహారాష్ట్ర ఓటమి

కలకత్తా, ఫిబ్రవరి 20: జాతీయ హాకీ ఛాంపియన్‌షిప్ టూర్నమెంటులో నేడు సర్వీసెస్‌జట్టు 2-1 గోల్సుతో బెంగాల్‌ను ఓడించి ఫైనల్ చేరుకొన్నది. సర్వీసెస్ ఫైనల్ చేరుకొనడం ఇది ఆరవ పర్యాయం.

అంతకుముందు క్వార్టర్‌ఫైనల్ రౌండులో మూడవపారి జరిగిన పోటీలో రైల్వేలజట్టు 3-0 గోల్సుతో మహారాష్ట్రను ఓడించినది.

సర్వీసెస్ బృందం నేడు అన్ని విధాలా ఎదిరి పక్షం కన్న మిన్నగా ఆడినారు. హాల్స్ విశేషమైన సామర్థ్యం ప్రదర్శించారు. ముఖ్యంగా రైట్ హాఫ్ జెకె ముఖ్ అందరికన్న గొప్పగా ఆడినారు.

బెంగాల్ హాస్పు ఆట ఇందుకు భిన్నంగా ఉన్నది. ఒలింపిక్ రైట్ హాఫ్ క్లాడియస్ మొదటి నుంచి చివరి వరకు ఎదిరి పక్షంవారి దాడులు నిరోధించడంలో నిమగ్నమై ఉన్నాడు. కనుక ఫార్వర్డ్సును తోడ్పడలేక పోయారు.

బెంగాల్ రైట్ ఇన్ అన్వర్ అహ్మద్‌ను సర్వీసెస్ బాస్సు కదల నివ్వలేదు. తతిమ్మా వారిలో సెంటర్ ఫార్వర్డ్ గురుదర్శన్‌సింగ్, రైట్ అవుటు ఖుద్దూస్ మాత్రం గోలు చేయడానికి ప్రయత్నిస్తూనే వచ్చారు.

ప్రథమార్థంలో మూడవ నిమిషంలోనే సర్వీసెస్ తిరఫున లెఫ్ అవుటు బోలా పెనాల్టీ కార్నర్ ఆధారంగా గోలు చేశారు. ద్వితీయార్థంలో 21వ నిమిషంలో పెనాల్టి బుల్లిలో దక్షిణ ఖుఖ్‌ను తప్పించుకొని బెంగాల్ లెఫ్ట్ ఇన్ సురేందర్ సింగ్ గోలు చేయడంతో ఉభయపక్షాలు సమఉజ్జీలయి వి. 29వ నిమిషంలో సెంటర్ ఫార్వర్డ్ హరిపాల్ లాంగ్ కార్నర్ ఆధారంగా గోలు చేసి సర్వీసెస్‌కు విజయం చేకూర్చినారు.

రెండు పర్యాయాలు రైల్వేలజట్టుతో సమఉజ్జీ అయిన మహారాష్ట్ర బృందం ఈ పేర మొదట్లో నిరంతరాయంగా దాడులు జరిపినా తిరువాతి తరువాత ఎదిరిపక్షం వారి ఎత్తులను ప్రతిఘటించలేకపోయారు, రైల్వేల సెంటర్ ఫార్వర్డ్ ఎర్నెస్ట్ సెబాస్టియన్ ఉభయార్థాలలోను ఒక్కొక్క గోలు, లెఫ్ట్ ఇన్ ప్యారాసింగ్ ఒక గోలు చేశారు.

ఉడ్‌కాక్‌పై కృష్ణన్ గెలుపు

సి. సి. ఐ. టెన్నిస్ సింగిల్స్ ఫైనల్స్

బొంబాయి, ఫిబ్రవరి 20: భారత క్రికెట్ (సి. సి. ఐ.) నిర్వహిస్తున్న ఓపెన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్స్ పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో నేడు అసియా, జాతీయ ఛాంపియన్ రామనాథన్ కృష్ణ 6-4, 10-8 స్కోరుతో వారెన్ ఉడ్‌కాక్ (ఆస్ట్రేలియా)ను ఓడించారు.

స్త్రీలు సింగిల్స్ ఫైనల్ లో ఫుమారి మిమో ఆర్నాల్డ్ (అమెరికా) 4-6, 6-4, 6-2 స్కోరుతో ఫుమారి ఎమ్. హెలియర్ (ఆస్ట్రేలియాను)ఓడించారు.

మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్ లో ఫుమారి హెలియర్, ఉడ్‌కాక్ 4-6, 6-1, 6-2 స్కోరులో సుమారి ఆర్నాల్డ్, ఎడ్రియన్ చే (రొడీషియా) లను ఓడించారు.

రన్‌జీట్రోఫీ క్రికెట్

సర్వీసెస్‌కు ఉత్తర మండలం ఛాంపియన్‌షిప్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: రన్ జీ ట్రోఫీ క్రికెట్ టూర్నమెంటు ఉత్తర మండలంలో ఢిల్లీ రైల్వే జట్టుకు మూడు రోజులుగా ఇక్కడ జరుగుతున్న లీగ్ పోటీ నేడు డ్రా అయినది.

ఈపోటీ డ్రా కావడంతో సర్వీసెస్‌కు ఉత్తరమండలం లీగ్ ఛాంపియన్‌షిప్ లభించినది. సర్వీసెస్ మొత్తం అయిదు పోటీలలో 56 పాయింట్లు సంపాదించినది, ఢిల్లీ జట్టు కార్యక్రమంకూడా ముగిసినది. ఢిల్లీ జట్టు 35 పాయింట్లు సంపాదించి రెండవస్థానం ఆక్రమించినది. రైల్వేల జట్టు 21 పాయింట్లుమాత్రమే సంపాదించినది. రైల్వేలజట్టు ఇంకా దక్షిణ పంజాబ్‌తో పోటీలో పాల్గొనవలసి ఉన్నది.

స్కోరు వివరాలు:

రైల్వేలజట్టు—99; 320 (ఎస్. జె. కంటాక్కర్ 100, ఎ. జెరాయ్ 103 ఎమ్. మెహరా 52, పి. భండారి 42 పరుగులకు మూడు, రాజేంద్రపాల్ 15, పరుగులకు నాలుగు).

ఢిల్లీ—153; అరు వికెట్లకు 162 (సీతారాం 28, పి. బి. మథుర్ 88 నాట్ అవుటు. గుల్షన్‌రామ్ 29 నాట్ అవుటు; బాలూగుప్తే 59 పరుగులకు మూడు, ఎమ్. మెహరా 21 పరుగులకు రెండు).

మహారాష్ట్ర గుజరాత్‌ల పోటీ

అహ్మద్‌నగర్, ఫిబ్రవరి 20: రన్‌జీ ట్రోఫీ క్రికెట్ టూర్నమెంటు పశ్చిమ మండలంలో మహారాష్ట్రతో ఇక్కడ ప్రారంభమైన లీగ్ పోటీలో గుజరాత్ జట్టు 147 పరుగులకు అవుటయింది. ఆట ముగిసేసరికి మహారాష్ట్ర జట్టు మూడు వికెట్లు నష్టానికి 88 పరుగులు చేసినది.

స్కోరు వివరాలు:

గుజరాత్ మొదటి ఇన్నింగ్సు-147 (ఎ. పటేల్ 40; నడ్కర్ణి 84 పరుగులకు నాలుగు, సదానంద్ మోహోల్ 34 పరుగులకు మూడు).

మహారాష్ట్ర మొదటి ఇన్నింగ్సు—మూడు వికెట్లకు 88.

ఇంగ్లండ్ తో మూడవ టెస్టు

వెస్ట్ ఇండీస్ 353 పరుగులకు ఆవుటు

కింగ్‌స్టన్ (జమైకా), ఫిబ్రవరి 20: ఇంగ్లండుతో ఇక్కడ సాగుతున్న మూడవ క్రికెట్ టెస్టులో నాలుగవ రోజు నేడు వెస్ట్‌ఇండీస్‌జట్టు మొదటి ఇన్నింగ్సులో 353 పరుగులకు అవుటు అయినది. ఇది ఇంగ్లండు మొదటిఇన్నింగ్సు స్కోరుకన్న 76 పరుగులు అధికం. ఆట ముగిసేసరికి ఇంగ్లండుజట్టు రెండవ ఇన్నింగ్సులో వికెట్ నష్టంలేకుండా 65 పరుగులు చేసినది.

నేడు లంచ్ వేళకు వెస్ట్ ఇండీస్ జట్టు మూడు వికెట్ల నష్టానికి 329 పరుగులు చేసినది. గార్‌ఫీల్డ్ సొబర్స్ 147 పరుగులు చేశారు. సొబర్స్ మొత్తం ఆరుగంటల 11 నిమిషాలు బాట్ చేశారు. ఒక సిక్స్, 21 బౌండరీలు కొట్టినారు.

లంచ్ తరువాత వేగంగా పరుగులు చేయ ప్రయత్నించి వెస్ట్ ఇండీస్ జట్టు ఒక గంట 22 నిమిషాలలో కేవలం 54 పరుగులకు తతిమ్మా ఏడువికెట్లు కోల్పోయినది.

వెస్ట్ ఇండీస్ జట్టులో మొదటిపారి టెస్టు పోటీలలో నాలాంటున్న సేమర్ నర్స్ చాలా సమర్థంగా బాట్ చేసి 70 పరుగులు చేశారు.

స్కోరు వివరాలు:

ఇంగ్లండు మొదటి ఇన్నింగ్సు—227 (గ్రాహమ్ 114, డెక్‌స్టర్ 25. అలెన్ 30 నాట్ అవుటు; హాల్ 69 పరుగులకు ఏడు).

వెస్ట్ ఇండీస్ మొదటి ఇన్నింగ్సు—

సి. హంట్ (స్థాథామ్)	7
ఆర్. కన్హాయ్ (రన్ అవుటు)	18
జి. సొబర్స్ (ట్రూమన్)	147
జె. సాలమన్ (అలెన్)	8
ఎస్. నర్స్ (ఇల్లింగ్ వర్త్)	70
ఎఫ్. సి. ఎమ్. అలెగ్జాండర్ (ట్రూమన్)	0
ఇ. మెక్‌మోరిస్ (బారింగన్)	78
ఆర్. స్కాట్ (ఇల్లింగ్ వర్త్)	6
కె. టి. రామధిన్ (స్థాథామ్)	5
సి. వాట్సన్ (స్థాథామ్)	8
డబ్ల్యు. హాల్ (నాట్ అవుటు)	0
ఎక్ స్ట్రా 16.	మొత్తం 353.

వికెట్లు పడిన విధము:

1-12, 2-56, 3-299, 4-329, 5-329, 6-329, 7-341, 8-347, 9-350.

బౌలింగ్ వివరాలు:

స్థాథామ్	32 1-8-76-3
ట్రూమన్	33 10-82-2
డెక్‌స్టర్	12-3-33-0
అలెన్	28-10-57-1
బారింగ్ 5	21-7-3-8-1
ఇల్లింగ్ వర్త్	30-18-46-2

ఇంగ్లండు రెండవ ఇన్నింగ్సు—

జి. పుల్లన్ (నాట్ అవుటు)	40
ఎమ్. సి. కాడే (నాట్ అవుటు)	17
ఎక్ స్ట్రా 8.	మొత్తం వికెట్ నష్టం లేకుండా 65.

కొత్తజాతీయ, ఆసియా రికార్డుల స్థాపన

వ్యాయామ క్రీడల పోటీలలో రైల్వేలపై సర్వీసెస్ గెలుపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: రైల్వేలజట్టుతో వ్యాయామ క్రీడల పోటీల్లో నేడు ఇక్కడి సర్వీసెస్‌జట్టు గెలుపొందింది. సర్వీసెస్ ప్రతినిధులు 141 పాయింట్లు సంపాదించగా రైల్వేలజట్టుకు 62 మాత్రమే లభించినవి.

ఈ పోటీలకు నిన్న రక్షణశాఖ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ప్రారంభోత్సవం జరిపారు. నేడు సమాప్తమైనవి.

ఆఖరిరోజు కార్యక్రమంలో నాలుగు జాతీయ రికార్డులను, మూడు ఆసియా రికార్డులను అధిగమించడం జరిగినది.

సర్వీసెస్ ప్రతినిధి మహీందర్ సింగ్ 1,500 మీటర్లలో ఆసియా, జాతీయ రికార్డులను అధిగమించారు. ఆయనమూడునిమిషాల 55.7 సెకన్లలో 1500 మీటర్లు పరుగెత్తారు. వెనుకటి జాతీయరికార్డు మూడు నిమిషాల 56 సెకన్లు ముకియార్ సింగ్ స్థాపించినది. ఆసియారికార్డు మూడు నిమిషాల 56.2 సెకన్లు.

8,000 మీటర్లు స్టీపుల్ ఛేజ్‌లో పాన్‌సింగ్ కొత్తరికార్డు స్థాపించారు. ఆయన ఎనిమిది నిమిషాల 59 సెకన్లలో పరుగెత్తారు. పాన్‌సింగ్ స్థాపించిన వెనుకటి జాతీయ రికార్డు తొమ్మిది నిమిషాల 12.4 సెకన్లు. ఆసియా రికార్డు తొమ్మిది నిమిషాల మూడు సెకన్లు. ఎమ్. పా (పాకిస్తాన్) స్థాపించారు.

మరథన్‌లో రైల్వేల ప్రతినిధి గుల్జారాసింగ్ రెండు గంటల 31 నిమిషాల 44 సెకన్లలో గమ్యం చేరినారు. ఇది కొత్త ఆసియా రికార్డు.

జాతీయ రికార్డుల వివరాలు ఇవి:

4×100 మీటర్లు రిలే—సర్వీసెస్ జట్టు గెలిచినది. కాలం 42 సెకన్లు. వెనుకటి జాతీయ రికార్డుకన్న అర్ధ సెకను మెరుగు.

పోల్ వాల్ట్—గురుదీప్ సింగ్ గెలిచారు. ఎత్తు 12 అడుగుల ఆరు అంగుళాలు. లాంగ్ జంప్ లక్ష్మీ బీర్ సింగ్, రామచంద్రన్ స్థాపించిన జాతీయ రికార్డు కన్న అర అంగుళం మెరుగు.

నిన్న రెండు ఆసియా రికార్డులు, మూడు జాతీయ రికార్డులు స్థాపించడం జరిగినది. వివరాలు ఇవి:

200 మీటర్లు—మిల్కాసింగ్ గెలిచారు. కాలం 21 సెకన్లు. మిల్కా లాంగ్ స్థాపించిన ఆసియా, జాతీయ రికార్డులను మించినది.

డిస్కస్ త్రో—బాక్సర్ సింగ్ గెలుపొందారు. దూరం 150 అడుగుల రెండు అంగుళాలు. పర్దమన్ సింగ్ నెలకొల్పిన వెనుకటి జాతీయ రికార్డు 157 అడుగుల ఏడు అంగుళాలు. బాక్సర్ సింగ్ స్థాపించిన వెనుకటి ఆసియా రికార్డు 156 అడుగుల నాలుగు అంగుళాలు.

5,000 మీటర్లు—పాన్‌సింగ్ గెలిచారు. కాలం 14 నిమిషాల 46.4 సెకన్లు. ఆయన స్థాపించిన వెనుకటి జాతీయ రికార్డు 14 నిమిషాల 54 సెకన్లు.

వ్యవసాయేతర భూములపై పన్ను

బిల్లును సెలెక్టుకమిటీకి పంపాలని నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 18:—ఆంధ్రప్రదేశ్ శాసనసభవారు ఇవాళ వ్యవసాయేతర సమయాలకు ఉపయోగించే భూములపై పన్నుల విధింపుకు ఉద్దేశించిన బిల్లును 15 మంది సభ్యులుగల సెలెక్టుకమిటీ పరిశీలనకు పంపాలని నిశ్చయించారు.

ఈ బిల్లును ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ప్రతిపాదించారు.

సెలెక్టుకమిటీలో శ్రీ కె. వి. రంగారెడ్డి (అధ్యక్షులు), వ్యవసాయ మంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి, శ్రీయుతులు మాధవరావు జె కె పాండె, గోపిడి నరసింహారెడ్డి, పి. గున్నయ్య, పి. వెంకటరామప్ప, షేక్ మౌలానా సాహెబ్, ఆర్. చంద్రా ఓబులరెడ్డి, కమ్మిలి అప్పారావు, జి. నరసింహమూర్తి, రావి నారాయణరెడ్డి, పి. సత్యనారాయణ, వానిలాల్ గోపాల కృష్ణయ్య, పి. రాజగోపాల్ నాయుడు, యస్. రాములు సభ్యులుగా వున్నారు.

వ్యవసాయేతర పనులకు ఉపయోగించే భూములపై విధించే భూమి పన్నును రాష్ట్రము అంతటా ఒకే పద్ధతికి తెచ్చే దృక్పథంతో ప్రభుత్వం వారు ఈ బిల్లును ఎంకల్పించారు.

వర్తకానికి లేదా పరిశ్రమలకు ఉపయోగించే భూములపై పెంటు లేదా 2/5 వంతు పంటలకు పన్ను ప్రమాణం ఇల్లా వుంటుంది.

50 వేల జనాభావున్న ప్రాంతాలలో వాణిజ్యమునకు వినియోగించే భూములపై 50 నయా పైసలు, పరిశ్రమలకు ఉపయోగించే భూములకు 25 నయా పైసలు, 25 వేలకు మించి 10 వేలలోపు జనాభావున్న ప్రాంతాలలో వాణిజ్యానికి ఉపయోగించేస్థలాలపై 30 నయా పైసలు, పరిశ్రమలకు ఉపయోగించే స్థలాలపై 15 నయా పైసలు, 5 వేలకు పైన 10 వేల లోపు జనాభాగల ప్రాంతాలలో 20 నయా పైసలు 10 నయా పైసలు, 5 వేల జనాభాకు మించనిప్రాంతాలలో 10 నయా పైసలు 5 నయా పైసలు పన్ను వసూలుచేస్తారు.

ఈబిల్లుపై జరిగినచర్చలో గ్రామీణ ప్రాంతాలను బిల్లునుంచి మినహాయించాలని పలువురు సభ్యులనూచించారు.

శ్రీయుతులు జి. యలమందారెడ్డి, పి. రాజగోపాల్ నాయుడు, డి. రామబ్రహ్మం, యల్. లక్ష్మణదాస, వానిలాల్, గోపాలకృష్ణయ్య, కె. కోటిరెడ్డి, వాగినేని వెంకయ్య చర్చలో పాల్గొన్నారు.

చర్చకు సమాధానమిస్తూ అసెంబ్లీ పన్నులు విధిస్తున్నారనే గొడవతప్ప ఏదోరకముగా పన్ను ఎగవేసే వారుగా నూటికి 90 మందివుంటున్నారనీ, డబ్బు లేకుండా ఎవ్వరు ప్రభుత్వము పనిచేయజాలదనీ ఉపముఖ్యమంత్రి చెప్పారు.

50 మైళ్ళ సైకిల్ పోటీలో బాబూ గెలుపు

హైదరాబాదు, ఫిబ్రవరి 20: ఆంధ్రప్రదేశ్ సైక్లింగు సంఘం నిర్వహించిన 50 మైళ్ళ సైకిల్ పోటీ(సీనియర్) లో షేక్ బాబూ (విజయవాడ) గెలిచారు. షేక్ బాబూ రెండుగంటల 39 నిమిషాల 50 సెకన్లలో గమ్యం చేరుకొన్నారు.

షా అలీబండా సైక్లింగ్ క్లబ్ ప్రతినిధి జాఫర్ షాఖాన్ రెండవ స్థానాన్ని, రైల్వేల ప్రతినిధి బి. బాలయ్య మూడవ స్థానాన్ని ఆక్రమించారు. ఈపోటీలో మొత్తం 14 మంది పాల్గొన్నారు.

జూనియర్స్ (18 సంవత్సరాలు లోపు వయసు కలిగినవారు) 30 మైళ్ళ సైకిల్ పోటీలో మంతాజ్ అహ్మద్ (ఎ. ఎమ్. సి. ఎ. క్లబ్. హైదరాబాదు) గెలిచారు. మంతాజ్ ఒకగంట 23 నిమిషాల 18.8 సెకన్లలో గమ్యం చేరుకొన్నారు.

మహమ్మద్ బిన్ అహ్మద్ (షా అలీ బండా సైక్లింగ్ క్లబ్) రెండవస్థానము, ఫరూక్ షాఖాన్ (ఉస్మానియా విశ్వవిద్యాలయం) మూడవ స్థానము ఆక్రమించారు.

చిన్న నీటిపనుల పథకాలకు కేటాయింపు అయిన మొత్తాలు

రాష్ట్ర బడ్జెట్ లోని మరికొన్ని వివరాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 20: 1960-61 సంవత్సరం బడ్జెట్ లో 10 లక్షల రూపాయలూ అంతకు లోపూ మొత్తాలు కేటాయించబడిన ప్రాజెక్టుల వివరం: గోదావరి ప్రాజెక్టు—10 లక్షలు. దెంకోడ ప్రాజెక్టు-10 లక్షలు, స్వర్ణ ప్రాజెక్టు-7 లక్షలు. పిడిగాం ప్రాజెక్టు-6½ లక్షలు. తోర్రిగడ్డ పంపింగ్ స్కీము-6 లక్షలు. జూరెలు ప్రాజెక్టు-6 లక్షలు. కనుపూరు కాలువ స్కీము-5 లక్షలు. కెటిఎల్ ప్రాజెక్టు-5 లక్షలు. లక్నవరం ప్రాజెక్టు-4 లక్షలు. పంపరజర్వాయరు-2 లక్షలు. పట్టిగడ్డ ప్రాజెక్టు-3 లక్షలు. లంకసాగరం ప్రాజెక్టు-150 వేలు. రామతీర్థం ప్రాజెక్టు-150 వేలు. పాలివాగు ప్రాజెక్టు-150 వేలు. బోయిలసాగరం ప్రాజెక్టు-138 వేలు. పరిశిపాగరం ప్రాజెక్టు-1 లక్ష. స్వర్ణముఖి ఎడమవైపు కాల్వ-1 లక్ష. కల్యాణి రిజర్వాయరు-1 లక్ష. బాహుదా రిజర్వాయరు-1 లక్ష. చెన్నకాయస్వామి గుడి ప్రాజెక్టు-75 వేలు. వరదరాజస్వామి ప్రాజెక్టు-50 వేలు. భీమవల్లి పెద్దచెరువు-20 వేలు. వరాహ రిజర్వాయరు-10 వేలు. పల్లవాగు ప్రాజెక్టు-10 వేలు. పుద్దువాగు ప్రాజెక్టు-10 వేలు. నక్కలవాగు ప్రాజెక్టు-10 వేలు. దోరపల్లివాగు ప్రాజెక్టు-4 వేలు. పశ్చిమ గోదావరిజిల్లాలో ని కొనూరు మొదలైన గ్రామాలకు నీటివసతులు కలిగించేందుకు 125 వేలు.

రోడ్లు, వంతెనలు

హైదరాబాద్, ఫిబ్రవరి 20: వివిధ జిల్లాలలో కొత్త వంతెనలు, రోడ్లు, వంతెనల నిర్మాణానికి వచ్చే సంవత్సరపు బడ్జెటులో ఈ దిగువ విధంగా మొత్తాలు కేటాయింపు అయాయి.

తిరుపతిలో రామానాయుడుగారు ఆస్పత్రి తాలూకు కొత్త భవనాలకు 725 వేలు.

నిజామాబాదులో కొత్త ఆస్పత్రి నిర్మాణానికి 122 వందలు. కవాడిగుడాలో పుష్కరాల భీమాపథకంక్రింద డిస్పెన్సరీ నిర్మాణానికి 40 వేలు.

గుంతికల్లు, చీరాల, భీమవరములలో అస్క్రియాపథకం కేంద్రాలు నెలకొల్పేందుకు 20 వేలు.

భద్రాచలంలో ఎక్కువ ఆదాయాల వారికి విశ్రాంతి గృహం కట్టించేందుకు 24 వేలు, తక్కువ ఆదాయాలవారికి విశ్రాంతి గృహం కట్టించేందుకు 24 వేలు. అమరావతిలో తక్కువ ఆదాయాల వారికి విశ్రాంతిగృహం కట్టించేందుకు 20 వేలు.

యాత్రా సమాచార కేంద్రాలు నెలకొల్పేందుకు 22 వేలు.

గోదావరి పాయలపైవంతెనలు

గోదావరి పాయ గౌతమిపై వంతెనకు 20,12,500 వశిష్టపై వంతెనకు ఒక లక్ష.

పులుపంపేట లాలాకెరువు మధ్యగల పెద్దరస్తా స్థాయిని హెచ్చించేందుకు 25,100.

తేతలివద్ద పెద్దరస్తాపగాను అతిరికాలపై వంతెన కట్టేందుకు 22,500 పెద్దరస్తాలో భాగంగా మడికి నుంచి వేపగిరి వరకూ ఆలమూరు కాలువగట్టు వెంబడి రోడ్డు వేసేందుకు 1,57,500 వేపగిరి నుంచి బొమ్మూరుకు కంకర రోడ్డు వేయుటానికి 69,200 తణుకు దగ్గర రస్తాను పూరివిలపలగా కలపటానికి రోడ్డు వేసేందుకు 99 వేలు, బొమ్మూరు నుంచి హుకుంపేటకు కంకరరోడ్డు వేయుటానికి 70,900, భీమడోలు-కైకరం రోడ్డును కూలిన్న గూడెం నుంచి కైకరం వరకూ వెడల్పు చేసి, కంకర వేసేందుకు 11,800, పత్తిపాడు వద్ద పెద్దరస్తాను పూరివిలపల నుంచి కలపటానికి 99 వేలు తణుకు దగ్గర గోస్తనీనదిపైన కొత్త వంతెన కట్టించేందుకు 47,810 ఖండవల్లి నుంచి తాడేపల్లిగూడెం కు గల రోడ్డు పాయిని హెచ్చించటానికి 2,94,800.

విజయవాడ వద్ద బందరు కాల్వకు వంతెన

విజయవాడ వద్ద కృష్ణపై గల రోడ్డి రెగ్యులేటరీ వంతెనకు ఉత్తరపు పైపుగల రోడ్డుకు బందరు కాలువపై వంతెన కట్టేందుకు 250 వేలు.

షోలాపూర్-హైదరాబాదు-విజయవాడ రోడ్డును 51/6 మైలురాయి నుంచి 74వ మైలురాయి వరకూ వెడల్పుచేసి, తారు వేసేందుకు 5 లక్షలు.

విజయవాడ వద్ద కృష్ణాబ్రిడ్జ్ పెద్దరస్తాకు అటూ ఇటూ రోడ్డు వేసేందుకు 5 లక్షలు.

కర్నూలువద్ద పెద్దరస్తా పల్లింపుకు 254 వేలు. కర్నూలుదగ్గర తుంగభద్రపై వంతెన కట్టేందుకు 20 వేలు.

హైదరాబాద్-కర్నూలు పెద్దరస్తాకు గాను రంగాపురంవద్ద కృష్ణపై వంతెన కట్టటానికి 15 లక్షలు. హైదరాబాద్ కర్నూలు రస్తాలో 87½ మైలురాయినుంచి 95/2 మైలు వరకూ రాతిగట్టడాలకు 129 700.

మచాబూబ్‌నగర్ డివిజన్లో పెద్దరస్తాను 100/7 మైలురాయినుంచి 126/1 మైలురాయివరకూ మళ్ళింపు చేయుటానికి 595 వేలు.

హైదరాబాద్-నాగపూర్ రస్తాను అశ్వేల్ కొత్తపు దిగువ మళ్ళించి చేయుటానికి 78 వేలు.

కొల్లూరు-బొంబాయిరోడ్డు రాయల చెరువు, బోగిసముద్రంమధ్య చిన్న వంతెన నిర్మాణానికి 2 లక్షలు.

గుంటూరు పెందుర్తిరోడ్డులో అక్కడక్కడ వంతెనలు కట్టటానికి 150 వేలు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు - ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు - ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 9]

మంగళవారం, ఫిబ్రవరి 23

హైదరాబాదు (ఎ)

(405, 4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-40 భక్తిరంజని 7-15 విజయవాడ వలె 7-45 సంగీత శిక్షణ 8-15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీతపాఠం.

మ॥ 12-10 కార్మికులకు 1-00 మహమ్మద్ మహబూబ్ దీన్: సితార్ 1-30 వాద్యగోష్ఠి 2-00 వయోలిన్ 2-10 ఉ. వా. 2.20 ఉన్నతి పాఠశాలలకు (ఉర్దూ) 2.50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, 3.45 ఉన్నతి ప

తాడేపల్లిగూడెం పురపాలక ఎన్నికలు

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 17: పురపాలక సంఘ ఎన్నికలు మార్చి 7న జరుగుతాయి. మొత్తం 14 వార్డులలోని 16 స్థానాలకు 80 మంది అభ్యర్థులు దాఖలు చేశారు. పరిశీలన తరువాత 22 మంది ఉపసంహరించుకున్నారు. 58 మంది పోటీ చేస్తున్నారు. ప్రచారం బాగా సాగుతోంది. పార్టీల పేరుతో కాకుండా వ్యక్తులుగా అన్ని పార్టీలవారు పోటీ చేస్తున్నారు.

విల్లింగ్‌డన్ హాస్పిటల్ నర్సింగు హోమ్స్, న్యూఢిల్లీ.

ఈ క్రింది ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

రిజిస్ట్రార్లు - ఎద్దరు (నేత్రము, దౌషధం) అనువారు మెడికల్ రిజిస్ట్రేషన్ 1959 ఇండియన్ మెడికల్ కౌన్సిల్ చట్టములోని షెడ్యూల్సులో పేర్కొనబడిన వారు. ఇతర యూనివర్శిటీ మెడికల్ అర్హతలున్నవి, ఎం.బి./మెడిసిన్ లేక డి.ఎల్.ఓ. విత్ రెగ్యులరాలజీ పోస్టుగ్రాడ్యుయేటు అర్హతలు. వృత్తిలో కనీసము మూడు యేండ్ల అనుభవము, ఆ మూడు యేండ్లలోను కనీసము ఒక యేడాది కాలము గుర్తింపబడిన యేహాస్పిటల్‌లోగాని నైతిక లేక బౌద్ధికశాఖలో హౌస్ సర్జన్‌గా పని చేసియుండవలెను. అవసరమైన అర్హతలు గల షెడ్యూల్డుకులములు/తెగల అభ్యర్థులకు ప్రాధాన్యత చూపబడును.

జీతము: నెలకు రు. 800. స్కేలు రు. 800-25-875. మరియు కేంద్రప్రభుత్వం వారి రేట్లు ప్రకారం యితర అలవెన్సులు యివ్వబడును. హాస్పిటల్ కాంపౌండ్ లోనే అద్దెకు క్వార్టర్ సింగిల్ నివాసవసతులు కల్పించబడును. అభ్యర్థి హాస్టలులో వుండవలెను. ఉద్యోగ కాల పరిమితి: మూడు యేండ్లు కాలము. కనీస సంతృప్తికరమైన పనిపై ప్రతి యేట్రా పొడగింపబడును.

హౌస్‌సర్జన్/ఫిజిషియను ముగ్గురు: అనుభవమైన అర్హతలు, 1959 ఇండియన్ మెడికల్ చట్టములోని షెడ్యూల్సులో పేర్కొనదానియందు వివరింపబడినట్టు మెడికల్ క్వాలిఫికేషనులు పొందినవారు కావలెను. మెడికల్ ప్రాక్టీషనరుగా రిజిస్టరు పొందియుండవలెను. గుర్తింపబడిన హాస్పిటల్‌లో ఒక యేడాది సర్వీసుగల అభ్యర్థి ప్రాధాన్యత యివ్వబడును. జీతము: యిస్తాము రు. 150. ఆసుపత్రియందు హాస్పిటల్ ఆవరణలోనే సింగిల్ నివాసవసతి ఉచితముగను యిచ్చును.

డెంటల్ మేట్రన్ - ఒకరు: అవసరమైన అర్హతలు: మెట్రిక్యులేషన్ మరియు ఎ గ్రేడ్ నర్సు మరియు మిడ్ వైఫ్‌గా వుంటూ కనీసము 5 యేండ్ల కాలము నర్సింగ్ సిస్టర్‌గా వున్న అనుభవము వుండవలెను. జీతము నెలకు రు. 200. స్కేలు రు. 200-10-300. మరియు రూల్సు ప్రకారము యివ్వవలసిన అలవెన్సులు హాస్పిటల్ నర్సెస్ హాస్టలు ఉచితమైన సింగిల్ నివాసవసతియు, నీరు, టైటింగు ఉచితంగాను యివ్వబడును.

స్టాఫ్ నర్సెస్ (లేడీస్)-ఎనిమిది మంది (రెసిడెంటు) జీతము రు 100-స్కేలు రు 100-5-125-6-185 మరియు నెలకు కట్టవు బత్తెము రు. 5, మెస్సింగ్ అలవెన్సు నెలకు రు. 30, కాంటెన్ సీటరీ అలవెన్సు నెలకు రు. 8-50 యూనిఫారము అలవెన్సు నెలకు రు. 6-25 వాకలి ఖర్చు నెలకు రు 4-50, హాస్టలు అవరణంలో ఫర్నిష్‌డ్ సింగిల్ ఉచిత నివాసవసతి, నీరు, రెంటు ఉచితము. కనీస విద్యార్హతలు: గుర్తింపబడిన యే యూనివర్శిటీలోగాని, మెట్రిక్యులేషన్ లేక మెట్రిక్యులేషన్ పరీక్షకు సమానమైన పరీక్ష అయివుండవలెను. 'A' గ్రేడ్ నర్సుగా వుంటూ మిడ్ వైఫ్‌గా రిజిస్టరై, అర్హతలు పొందిన తరువాత ఆసుపత్రులో బాగా పనిచేసిన అనుభవము కలిగియుండవలెను. ఇటి వారికి ప్రాధాన్యము చూపబడును. దరఖాస్తుదారులు విద్యార్హతలు కలవారు వుంటూ, నర్సింగు పనిచేయుచుండవలెను. (దరఖాస్తు/ఉద్యోగము కోరువారికి తాము పనిచేయుచున్న ప్రాంతమునుండి ఆగు నెలకు పైగా గైరు హాజరై వుండరాదు మరియు ఎక్స్‌జికల్ మెడికల్, మెట్రిక్ట్ శిక్షణ కూడ పొందియుండవలెను.

లేడీ స్టాఫ్ నర్సెస్-ఒకటి (రాత్రి రెసిడెంటు) జీతము నెలకు రు. 70/- స్కేలు రు 70-5-100 మరియు నెలకు అలవెన్సులు రు. 55, ఇంట్ అద్దె అలవెన్సు రు. 10, కాంటిన్ సీటరీ అలవెన్సు నెలకు రు. 5 యూనిఫారము అలవెన్సు నెలకు రు. 6-25 వాకలి అలవెన్సు నెలకు రు. 4-50 అర్హతలు: పైన తెలిపిన రెసిడెంటు స్టాఫ్ నర్సు అర్హతలే వుండవలెను. 8 గంటల వారము లో రోజు గంటలు లేక ప్రతిదినము 6 గంటలే పని చేయుచుగల విధి ఆసుపత్రి అవరణములో నుండవలెను. పై ఉద్యోగము లన్నియు ప్రస్తుతమునకు తాత్కాలికమైనవి. గానీ, పొడిగింపబడుచుండవచ్చును.

పై ఉద్యోగములకు దరఖాస్తులు పంపువారు, అర్హత పరీక్షలు, తమ వయస్సు, విద్యాయోగ్యతలు మరియు కులము లేక పుట్టుక, పనిచేయు ప్రాంతము, నివాసము, వారికి 25-2-60 తేదీ నాటికి రాలేదు గనుక అవసరమైతే ఆ తేదీ తరువాత వచ్చే దరఖాస్తులు అలోచింపబడవు.

DA-598 (26)

అవినీతి ఆరోపణలపై నిపుణుల దర్యాప్తు

ప్రజల కష్టాలు తెలుపుకునేమార్గం: రాజమండ్రిసభలో దేవరఖ్ సూచన

("ఆంధ్ర పత్రిక" ప్రత్యేక ప్రతినిధి)

రాజమండ్రి, ఫిబ్రవరి 20: తమ కష్టనష్టాలను ధైర్యంతో అధికారులకు తెలియచేసుటకు ప్రజలను ప్రోత్సహించటం అవసరమనీ, దీనివలన గ్రామ నిపుణులసంఘం ప్రాథమికదర్యాప్తు జరిపినట్లయితే కొన్ని సందర్భాలలో అవినీతి బయటపడవచ్చునని, కళ్యాణ విద్యాలయాల ధనసహాయసంఘం అధ్యక్షుడు శ్రీ సి. డి. దేశముఖ్ నేడు ఇక్కడి లేమిసి జరిగిన సన్మానం సందర్భంలో సూచించారు.

ప్రభుత్వ కళాశాలలకు తమ ఉన్నతనాలను పురస్కరించుకొని శ్రీ దేశముఖ్ ఇక్కడకు వచ్చారు. పురపాలక సంఘ కార్యాలయం వద్ద పురపాలక సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. బాలాజీదాస్ స్వాగతం చెప్పి, తోటి పట్టణాలను పరిచయంచేశారు. తరువాత పురపాలకసంఘం సమర్పించారు. పురపాలకుడుగా శ్రీ దేశముఖ్ ప్రవర్తించిన శక్తివామర్థ్యాలను నివేదికలో ప్రస్తుతించారు. ప్రభుత్వకళాశాలలో విద్యార్థులకు ఉపకారవేతనాలు ఇవ్వడానికి రు 10 వేలు మంజూరు చేయదలచినట్లు పురపాలక సంఘం ప్రకటించింది.

శ్రీ దేశముఖ్ తమకు జరిగిన గౌరవానికి కృతజ్ఞత వెల్లడించి, అవినీతి పరులు విచారణకు ఒక సంఘాన్ని నియమించాలని లోగడ తాము చేసిన సూచన గూర్చి ప్రస్తావించారు. అది చాలా ముఖ్యమైన విషయమనీ, తమ కష్టనష్టాలను ధైర్యంతో అధికారులకు తెలియజేసుటకు ప్రజలను ప్రోత్సహించాలని అన్నారు. మంత్రులపైగాని, ఉన్నతాధికారులపైగాని, ముఖ్యమంత్రులకు లేగా ప్రధానమంత్రికి సామాన్యులు ఫిర్యాదుచేయటం వాంఛనీయమైనపనిఅనీ, ప్రజాస్వామ్యం సక్రమంగా పనిచెయ్యాలంటే శాసనసభలోని రాజకీయపక్షాలన్నీ కూడా కొన్ని నిబంధనలను పాటించాలని తెల్పారు.

పురపాలకసంఘ సభ్యుడు శ్రీ వి. ఎల్. ఎన్. వెంకట్రామయ్య వందన సమర్పణం చేశారు.

అనంతరం శ్రీ దేశముఖ్ కేంద్ర పాలకుల పరిశోధనా సంస్థకు, శ్రీ దామెర్ల రామారావు చిత్రకళామందిరాన్ని సందర్శించారు. పాలకుల పరిశోధనాసంస్థ వద్ద సంస్థ డైరెక్టరు శ్రీ జి. ఎస్. మూర్తి ఆయనకు స్వాగతం చెప్పారు. చిత్రకళామందిరంవద్ద శ్రీయుతులు రామారావు డి. వెంకటరావు, విస్సా అప్పారావు స్వాగతం చెప్పారు.

(వ. వి.)

విజయవాడ-హైదరాబాద్ డీలక్సు బస్సులు

విజయవాడ, ఫిబ్రవరి 21: ఇక్కడ్నుంచి హైదరాబాదుకు నిన్నటినుంచి డీలక్సు బస్సు సర్వీసు ప్రారంభమయింది.

డీలక్సు బస్సు ఇక్కడ ఉదయం 7.30కు బయలుదేరి మధ్యాహ్నం 2-30 హైదరాబాదు చేరుతుంది. అటునుంచి వచ్చేది అక్కడ 3 గంటలకు బయలుదేరి రాత్రి 10 గంటలకు ఇక్కడికి వస్తుంది.

మచిలీపట్నంనుంచి హైదరాబాదుకు పరాసరి ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసు కూడా నిన్నటినుంచే ప్రారంభమైంది.

ఈ రెండు రకాల బస్సులూ కూడా దారిలో కొన్నిచోట్ల మాత్రమే ఆగుతాయి. హైదరాబాదు విజయవాడల మధ్య ఇవి నల్కొండపల్లి, సూర్యాపేట, కోడాడు, జగ్గయ్యపేట, నందిగామలలోనూ, విజయవాడ బందరుల మధ్య పుయ్యూరు, పామర్రులలోనూ మాత్రమే ఇవి ఆగుతాయి.

ఇజ్రేల్‌కు పాశ్చాత్య రాజ్యాల మద్దతు

నాజర్ నిశిత విమర్శ

డమాస్కస్, ఫిబ్రవరి 20: బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు ఇజ్రేల్‌ను సమర్థిస్తున్నవని, పశ్చిమాసియా సమస్యలో ఇజ్రేల్ దృక్పథానికి సమర్థించే తీర్మానాలను అవి బలపరచినవని సంయుక్త అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్ నేడు విమర్శించారు.

మధ్య పశ్చిమాసియాలోని హామాలో వేలాది ప్రజలు పాల్గొన్న సభలో మాట్లాడుతూ తాను, తన ప్రభుత్వము, తన మంత్రులు, సంయుక్త అరబ్ రిపబ్లిక్‌లో ప్రతి ఒక్కరూ ఇజ్రేల్‌ను పూర్తిగా తుడిచివేయడానికి అధికారులు అనుకొన్నారని జకార్తాకు చేరిన వార్తలలో ఉన్నది. శ్రీ కృష్ణమేనన్ సోమవారం సాయంకాలం సురబాయాలో బహిరంగ సభలో ప్రసంగించనున్నారు.

రాజమండ్రి కాలేజికి లక్షన్నర మంజూరు

(1 వ పేజీ తరువాయి)

తెలుసుకొని సంతోషిస్తాను ఈ సంస్థ కృషిలో చాలా సక్రమంగా పనిచేసినది; ఇకముందు కూడా అట్లాగే పనిచేస్తుందని ఆశిస్తున్నాను."

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య పంపిన సందేశంలో ఇలా ఉన్నది "నా జన్మభూమి ప్రత్యేకత్వాలకు తగిన కోత్సవాలు జరుగనున్నవని తెలుసుకొని సంతోషించాను. ఈ ఉత్సవాలలో పాల్గొనలేనందుకు విచారిస్తున్నాను. కొరికి ఉన్నప్పటికీ హైదరాబాదులో నూతన పరిణామాల అక్కడికి రాలేక పోతున్నాను. ఉత్సవాలు జయప్రదంగా జరగాలని కోరుతున్నాను.

కార్యదర్శి శ్రీ. వి. పి. రంగారావు నివేదిక సమర్పించారు. ప్రధానాధ్యాపకులు శ్రీ కె. రాజన్నగారు కళాశాల చరిత్రను వివరించారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఇక్కడ సంస్కృతం, హిందీ, భూగర్భశాస్త్రాలలో బోధనసౌకర్యాలు ఏర్పాటు కానున్నవని, భాషా-గ్రాడ్యుయేట్ కోర్సుల నిర్వహణకు ఈ సంస్థ ఎన్నికోగలదని ఆశిస్తున్నామని చెప్పారు.

ఈ ఉత్సవాల సందర్భంలో సుమారు రు 50 వేలు వసూలు అయిందనీ, విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వడంకోసం కళాశాలకు నికరంగా రు 25 వేలు అందజేయటం జరుగుతుందనీ శ్రీ బులుసు సాంబమూర్తి చెప్పారు. కళాశాలలో చదివే ఒక పేద విద్యార్థినికి ప్రతి సంవత్సరం ఉపకార వేతనం ఇచ్చేందుకు పురపాలక సంఘం రు 10 వేలతో ఒక నిధి ఏర్పాటు చేయ్యాలని నిశ్చయించినట్లు సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. బాలాజీదాస్ ప్రకటించారు.

కళాశాలకు స్వర్గీయ చిలకమర్తి లక్ష్మీనరసింహం, అడవి బాపిరాజు, భమిడిపాటి కామేశ్వరరావుగారల చిత్రపటాలు బహూకరింపబడాయి. మాజీ ప్రధానాధ్యాపకుడు శ్రీ కూల్ శ్రేలిఖించిన ఆరు చిత్రపటాలు కూడా బహూకరింపబడాయి. సంయుక్త కార్యదర్శి శ్రీ పుగరాజారావు శతవార్షికోత్సవ సావనీర్ సమర్పించగా, శ్రీ దేశముఖ్ దానిని ఆవిష్కరించారు. కళాశాల పూర్వవిద్యార్థి, 98 సంవత్సరాల వయస్సుగల వృద్ధుడు అయిన శ్రీ నల్లజర్ల పందుముఖి హనుమంతరావుకు, శ్రీ వల్లూరి సూర్యనారాయణశాస్త్రికి శ్రీ దేశముఖ్ కిరీటాలు అలంకరించారు. వారు ఇద్దరు తమకు జరిగిన గౌరవానికి కృతజ్ఞతలు వెల్లడించారు.

శ్రీ దేశముఖ్ తమ ఉపన్యాసంలో ఇలా అన్నారు: "ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ఈ కళాశాలలో పని చేశారని నాకు ఇదివరకు తెలియదు. వా భార్య జన్మస్థలమైన ఈ పట్టణానికి రాగలిగినందుకు సంతోషిస్తున్నాను. నా చిరకాల మిత్రుడు శ్రీ పి. ఎస్. రావు ఈ కళాశాలలో చదువుకున్నారు. ఆయన ద్వారానే ఈ పట్టణాన్ని గూర్చి విన్నాను. ఆంధ్రులకు ఈ పట్టణం పాండిత్య-కృషికేంద్రం. ఈ కళాశాల విద్యార్థులు క్రమశిక్షణతో భిన్నరంగాలలో ప్రవర్తించక పోతున్నారను నంతో సం."

1958 లో గోదావరికి వచ్చిన వరదనుగూర్చి ప్రస్తావించి, ఆ సంవత్సరమే ఈ కళాశాల శతవార్షికోత్సవాలు జరుగవలసి వచ్చిందని శ్రీ దేశముఖ్ తెల్పారు. అప్పుడు ఆయన కేంద్ర ఆర్థిక మంత్రిగా ఉన్నారు. వరదల్లో సర్వస్వమూ కోల్పోయింటటానికి కేంద్ర ప్రభుత్వం ఉదారంగా సహాయం చేసింది. ఇక్కడి పరిశ్రమల అభివృద్ధికి చక్కని పథకాలు ఉన్నాయనీ, పురపాలక సంఘం ప్రజలకు తగు సూచనలు, మరుగు పొరుదు వసతులు కలిగించాలనీ శ్రీ దేశముఖ్ సూచించారు. కళాశాల అనంతరం గూర్చి పత్రికలలో పేర్కొన్న విషయాలను ప్రస్తావించి, విద్యాసంస్థ చేసిన వాగ్దానాలు అనులు కోగలదని ఆశించారు.

కేంద్రసాంఘిక సంక్షేమ మంత్రి అధ్యక్షులు శ్రీమతి గుర్లా బాయ్ దేశముఖ్ విజ్ఞానశాస్త్ర, సాంస్కృతిక పరిస్థితులు ప్రారంభోత్సవంజరుపుతూ 15 సంవత్సరాలకు లోబడిన వయస్సుగల పిల్లలందరికీ రాజ్యాంగరీత్యా విద్యా వసతులు కలిగించవలసి వున్నదనీ, ఈ కళాశాలవంటి సంస్థలు విధిగా అభివృద్ధి చెందగలవనీ చెప్పారు. గ్రామసీమలలో కూడా విద్యా సదుపాయాలు అధికం కావాలని సూచించారు.

సంయుక్త కార్యదర్శిని శ్రీ మతి అద్దేపల్లి వికలకొనందకలి వందన సమర్పణం చేశారు. శ్రీ సి. రమణగ్నిశర్మ కళాశాలపై తాము రచించిన గీతం గానం చేశారు. విద్యార్థుల సంగీతకచేరీ నిర్వహించారు. కుమారి లలితాంబ, మీనాక్షీనాట్యం ప్రదర్శించారు. కళాశాల విద్యార్థి ఉపకార వేతనాల నిధికి సహాయార్థం, రాష్ట్ర సచివాలయ సాంస్కృతిక సంఘంవారు నాటకం ప్రదర్శించారు.

రాష్ట్రపతి సందేశం

కళాశాల శతవార్షికోత్సవ సంవత్సరంలో రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ పంపిన సందేశంలో ఇలా ఉన్నది: "ఈ ఉత్సవాలను పురస్కరించుకొని కళాశాల విద్యార్థులకు, అధ్యాపకులకు, కార్యనిర్వాహకవర్గ సభ్యులకు నా హృదయపూర్వక అభినందనలు అందజేస్తున్నాను. ఇలాంటి శుభసమయాలలోనే, గతంలో సాధించిన విజయాలను సమీక్షించుకొనేందుకు, ఇకముందట నిర్వహించుకోవలసిన కార్యక్రమాలను రూపొందించుకునేందుకు అవకాశం కలుగుతుంది. ఉత్సవాలు ఘనంగా కొనసాగాలనీ, వీటి వల్ల ఆ ప్రాంతంలో చైతన్యాన్ని కలిగించే శక్తులకు దోహదం కలుగవలదనీ ఆశిస్తున్నాను."

1962 లో ఎన్నికల నిర్వహణ: వారంరోజుల్లో పోలింగ్ పూర్తి

ఎన్నికోద్యోగుల నిర్ణయం

("ఆంధ్రపత్రిక" విశేషము)

తెలుగుదేశం. ఫిబ్రవరి 20: 1962 లో జరిగబోయే జనరల్ ఎన్నికలలో పాల్గొనదలచిన వారంతా జనవరి 31 లోగా పూర్తి కావాలన్న సూచనను ప్రధాన ఎన్నికోద్యోగులు ఆమోదించారు. ఓటుపత్రాలపై గుర్తింపు పద్ధతిలోనే ఈ ఎన్నికలు జరిగాలనికూడా వీరు నిర్ణయించారు. అయితే మరి మూడు మూడు నెలల వరకు పార్టీలు ప్రాంతాలలో మాత్రం పూర్వపు వోటింగ్ పద్ధతి నే అనుసరిస్తారు.

నిన్నటి సమావేశం ఈ ఉద్యోగులు ఇక్కడ సమావేశమై ఎన్నికల నిర్వహణగురించి నిర్ణయాలు జరిపారు. ఎన్నికల కమిషనర్ శ్రీ కె. వి. కె. సుందరం అధ్యక్షతన సమావేశం జరిగింది. ఆ కార్యక్రమాలలో ఎటువంటి గుప్తస్థంఘటనలు లేకుండా పోలింగ్ ఒక్కరోజున జయప్రదంగా పూర్తిచేయవలెనని, ఈ సారి జనరల్ ఎన్నికలలో దేశమంతటా పోలింగ్ వారంరోజులలో పూర్తిచేసి ఆవెంటనే ఓట్లులెక్కించి ఫలితాలు ప్రకటించవలెనని అభిప్రాయపడ్డాయి" అని శ్రీ సుందరం ఈ సమావేశం విలేఖరులతో అన్నారు.

ఓటర్ల జాబితాల సవరణ, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ పత్రాలను పరిశీలించి చిరునామాను స్పష్టంగా పంపడం ఈ మొదలైన విషయాలుకూడా ఈ సమావేశంలో చర్చకు వచ్చాయి. ఎన్నికల జాబితా కనీసం మూడేళ్ళకు ఒకసారి సవరించాలని అంగీకరించారు.

మరో రెండురోజులపాటు ఈ సమావేశాలు కొనసాగుతాయి. డిప్యూటీ ఎన్నికల కమిషనర్ శ్రీ సుబ్రహ్మణ్యం ఎన్నికల కమీషన్ కార్యదర్శి, శ్రీ ఎస్. పి. రాయ్ చౌధురి రాష్ట్రాల ప్రధాన ఎన్నికోద్యోగులు తదితర ఉద్యోగులు కలసి 37 మంది ఈ సమావేశంలో పాల్గొంటున్నారు.

వార్తా పత్రికల వార్షిక నివేదికలు

ఈ 29 లోగా పంపాలని రిజిస్ట్రార్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: వార్తాపత్రికల నడుపువారందరూ 1959 సంవత్సరానికి సమర్పించవలసిన వార్షిక నివేదికను (స్టేట్‌మెంటు) ఫిబ్రవరి 29 లోగా వార్తాపత్రికల రిజిస్ట్రారు కార్యాలయం పిడోగా పత్రికా ప్రకటనను జారీ చేసింది.

"ఈ నివేదికను సమర్పించటానికి అనుమతించిన గడువును ఇంచే పొడిగించేదీ లేదు. నిర్ణీత గడువులోపల ఈ వార్షిక నివేదికను సమర్పించటానికి నిరాకరించినా, నిర్లక్ష్యం చేసినా 19-కి సెక్షన్ క్రింద శిక్ష విధించవచ్చు. ఈ సెక్షన్ క్రింద రు. 500 దాకా జరిమానా గూడా వేయవచ్చు" అని ఈ ప్రకటనలో ఉంది.

ఈ వార్షిక నివేదికలను (స్టేట్‌మెంట్స్) పంపవలసిన పత్రికల (ఫారం)ను రిజిస్ట్రారు, తెలిసివున్న అన్ని పత్రికలకు సప్లయి చేసివున్నారు.

ఒక పత్రికయొక్క అమ్మకం (సర్క్యులేషన్) రెండువేలకు మించి వున్నప్పుడు వార్షిక నివేదికలను (స్టేట్‌మెంట్సు) చార్టర్డ్ అకౌంటెంటు భృతి (పర్టిఫై) పరచవలసి ఉంటుంది.

టెండరు నోటీసు

ఆదవాని పోస్టాఫీసు మార్కెటింగు సొసైటీ, ఆదవాని.

యమ్మిగనూరు గ్రామంలో రు. 25,000-00 వెలకల గడంగు కట్టుటకు నీలు చేసిన టెండర్లు రు 12,000/- ధరావతి పై ఆఫీసులో వెల్లించి పరిశీలనతో 26-2-60 తేదీ 4 గంటలలోగా పోస్టాఫీసు చేరుటట్లు పంపవలెను. 26-2-60 తేదీ 5 గంటకు టెండర్లు తెరవబడును. కారణములు తెలుపక పై టెండర్లు అంగీకరించుట కాను. నిరాకరించుటకును పోస్టాఫీసువారికి సంపూర్ణ హక్కు గలదు.

ఆఫీసు పని చేయు కాలములో గడంగు పోస్టులు పరిశీలించవచ్చును.

పై. గాదివింగన రెడ్డు,
ప్రెసిడెంటు.

పేటెంటు నోటీసు

కూజిపిను, పంచాగతీ యోగాలు, బస్సుప్రయాణము, జైలుశిక్షలు, బండ్లదొడ్డి, పిచ్చోళ్లు, ఒబాగులు మరియు తిరిగి అప్పుకొను కూలిగాలు వగైరాలపై గుడుసుము వసూలు చేసుకొనే హక్కు గత 27-2-60 తేదీ పాయంకాలము 2 గంటల నుండి మూజీపీసు పంచాయితీ ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే బహిరంగముగ వేలం వేయబడును. పాట షరతులు, తదితర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకోవచ్చును.

యం. సత్యనారాయణ,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
పంచాయతీ ఆఫీసు, నూజివీడు

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదీనీ, మీపరిస్థితి నిర్వహణగురించినీ, మీకు తెలుసుకోవగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు యిష్టమగు ఒక పువ్వు పేరునూ, మీగు వ్రాయుతేదీ, పిల్లి వివరములునూ, మీ పరిస్థితి చిరునామాయునూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిశాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము, గణించి, మీరు కోర్కులు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, వ్యవహారములలో మీకు భయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, కూర్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అక్రస్తాద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాపవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి.పి.గా పంపగలము. (వి.పి.చార్జీలు ప్రత్యేకం) సమగ్రగ్రామ లేదా పున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకమువాపసు. ఒక పారిపరీక్షీంచండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotish (AP-3) Jullundur City.



ప్రణాళిక పథకాలక్రింద రాష్ట్రంలో వచ్చేఏడు ఖర్చు

హైదరాబాదు, ఫిబ్రవరి 20 ఆంధ్రప్రదేశ్‌లో ద్వితీయ ప్రణాళిక క్రింద 1960-61 సంవత్సరానికి కేటాయించిన 4404.86 లక్షలు ఈ దిగువ విధంగా ఖర్చుచేస్తారు.

రాష్ట్రప్రణాళిక ఖర్చు	440486000
కేంద్రం పథకాల ఖర్చులో కేంద్రం భరించేవాటా	68008000
మొత్తం	508444000

రెవెన్యూ:

భూమిశిస్తుద్వారా	278 వేలు
అడవులమీద	2168 వేలు
సాధారణ పరిపాలన ద్వారా	2728 వేలు
జైళ్ల ద్వారా	1886 వేలు

విద్యలు:

సాధారణ విద్యకు	34181000
సాంకేతికవిద్య	7210000
వైద్యవిద్య	18916000
ప్రజారోగ్యం	16771000

వ్యవసాయం:

మత్స్యపరిశ్రమ	2687000
వ్యవసాయఇంజనీరింగ్ ప్రదర్శనలకు ప్రచారానికి	2914000
	9152,00
మిగతా పథకాలకు	5160,00
పశుసంపద	9479000
సహకారం	13812000
పరిశ్రమలు	9304000

తతిమ్మాశాఖలకు:

కార్మిక, కార్మిక సంక్షేమశాఖలకు	700000
గిరిజన గిరిజన తెగివారు	
వెనుకబడిన జాతులకు	11799000
సాంఘిక సంక్షేమం మొదలైన వాటికి	52980000
సివిల్ సర్వీసు	5515000
ఆదాయం వచ్చే విద్యుచ్ఛక్తి పథకాలకు	800000
చిల్లరమల్లర పనులకు	45220000
సమాజసేవకోసం, జాతీయ విపరణ	38887000

పెట్టుబడి వ్యయం:

అడవులమీద	1206000
ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్: (క్రమ్మక్షియల్)	
మేజర్ ఇరిగేషన్ పథకాలకు	80003000
మధ్య రకం ఇరిగేషన్ పథకాలు	14023000
మైనర్ ఇరిగేషన్ పథకాలు	452000
కాన్‌కమ్మర్షియల్ ఇరిగేషన్ పనులకు	28107000
ప్రజారోగ్యం ఖర్చులు	
పెట్టుబడి వ్యయం క్రింద	3450000
స్వయంసాయాభివృద్ధి, పరిశోధన పథకాలకు	9380000
పరిశ్రమల అభివృద్ధికి	7000000
రోడ్డు రవాణాసంస్థకు	183000
సహకార సంఘాలు మిల్లుల గిడ్డంగుల సంఘాలకు	2800000
పారిశ్రామిక నగరాలకు	1800000
నాగార్జునసాగరానికు	9000000
రెవెన్యూ ఖాతాలో చేరని	
సివిల్ వర్క్స్ పథకాలకు	23371000
రోడ్లు	13244000
ఇతర పనులకు	1878000
విద్యుత్పథకాలు:	
మాచ్‌ఖండ్	4562000
తుంగభద్ర	6839000
ఇతర జలవిద్యుత్పథకాలకు	4993000
పారిశ్రామిక గృహనిర్మాణానికి	2036000
తక్కువ వెనుకబడిన వారి గృహనిర్మాణానికి	6860000
మురికివాడల అభివృద్ధికి	412000
మొత్తం	257209000

ఋణాలు:

స్వయంసాయదారులకు	2150000
కుటీర పరిశ్రమలకు చిన్న పరిశ్రమలకు	2653000
తక్కువ వెనుకబడిన వర్గాల గృహనిర్మాణానికి	15878000
పురపాలక సంఘాలన్నవి పట్టణాలలో రోడ్ల నిర్మాణానికి	86100
సమాజసేవకోసం ప్రాజెక్టులకు	10288000
బావుల డిబెంచర్లకు	4880000
పట్టణాలలో నీటి సప్లయి డ్రైనేజి పథకాలకు	8150000
విద్యుచ్ఛక్తి సంస్థలకి	8002000
చిల్లరమల్లర	238000
మొత్తం	5,6887000

మొత్తం ప్రణాళిక కార్యక్రమాల వ్యయం 50,84,44000

హాలీవుడ్ అగ్రనటుడు ఫ్రెడరిక్ మార్చ్ అరెస్టు

మద్యనిషేధచట్టంక్రింద ఆరోపణ: మధుర పోలీసులచే కారు గాలింపు

మధురై, ఫిబ్రవరి 21: మద్యనిషేధాన్ని ఉల్లంఘించటాన్ని ఆరోపణపై సుప్రసిద్ధ హాలీవుడ్ నటుడు ఫ్రెడరిక్ మార్చ్, ఆయన పత్నీమణి (ఈ మెయిడా పిరూతారు) శోభనవ్యాధిని కనుగొనేరీతిని కనిపెట్టిన సుప్రసిద్ధ అమెరికన్ డాక్టర్ క్రోసు, ఆయనభార్య, గుర్తించబడుతున్న మధురకు దాదాపు వంద మైళ్ల దూరంలోవున్న లోయర్ క్యాంప్‌వద్ద అరెస్టు చెయ్యబడినట్లు యిక్కడకు వార్తలు చేరినవి.

ఈ "రుచురని గుడలూర్ పోలీసు స్టేషనుకు తీసుకొనివచ్చారు. 80 వేల రూపాయల జామీనుపై విడిచి పెట్టుటకు వీరు అంగీకరించారు. పోలీసులు వారిని అరెస్టుచేసి జామీనుపై విడుదల చేశారు. తమ ప్రయాణానికి సమస్తమైన ఏర్పాట్లు చేసే పర్యటక్సీ అసలు సంగతి తెలుసుకొనేందుకు మార్చి బృందం చాలా బాధపడింది. ఈ పర్యటక ప్రతినిధి శ్రీ ఎస్. సుబ్రమణ్యం ఎక్కడుందుకు జామీనిస్తానని ఆటక్సీవారికి తెలిపారు. "టాక్సీవారు, మనుష్యులు, అవసరమైతే తమ తిరుపుడు ఆపేశ్యాగా అనుమతి కలిగించి పోర్టు కోర్టుకు లాగినందుకు సిద్ధం." మార్చికి మద్యం పర్మిట్ కొద్దిరోజులక్రితం అయిపోయిందట.

ప్రకటన

మైసూరు రాష్ట్రములోని దక్షిణ కన్నడ జిల్లా ఉడుపి వాస్తవ్యులు అస్సిస్టెంటు పోలీస్ అను సువాసకుడు యీనెల 22 వ తేదినుండి 28 తేదివరకు ప్రతి దినము సాయంత్రము 6 గంటలనుండి విశాఖపట్నం కె.జి.యం. హైస్కూలు ఆవరణలో పెట్టిలు జ్యోతిషమునుల పరిచయం చేయగలరు. కావలసినవారు వచ్చి వివరములు తెలుసుకొనగలరు. ఉపన్యాసములు యింగ్లీషులో యివ్వబడును. అవి తెలుగులోనికి తర్జుమా చేయబడును.

హెచ్. సి. పాంక్,
విశాఖపట్నం.

టెండరు నోటీసు

నూజివీడు పంచాయతి కిరణులలోను, పోలు చేయబడిన చెత్త బగ్గిరాను, కంపోస్టు డిపోకు తోలుటకు పంచాయితీ రబ్బిషుబండ్లు 8 కి మైలుబండ్లు 2 కి, దున్న లేక్కెడ్లు, డ్రైవర్లు 1960-61 సంవత్సరములకు సప్లయి చేయుటకు గాను డి. 29-2-60 సాయంకాలము 4 గంటలవరకు సీలువేయబడిన టెండర్లు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తీసుకోబడును. అదే రోజున 4-30 గంటలకు హాజరైన టెండరుదారు ఎదుటనున తెరవబడును. టెండరు మరతులు. తిరిగి వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

యం. నత్యనారాయణ,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
పంచాయితీ ఆఫీసు, నూజివీడు.

అది ధీరజ్ ప్రెసిడెంట్



శాసనసభ ప్రశ్నోత్తరాలు:

నాగార్జునసాగర్‌కు సిమెంటు సప్లయి

ధర పెరిగినందున అంచనాలు మారే సూచన

హైదరాబాదు, ఫిబ్రవరి 20: పూర్వం కంటే ఇప్పుడు సిమెంటు ధరలు పెరిగినందున నాగార్జున సాగర్ ప్రాజెక్టు అంచనాలు మరో 3కోటి లక్షలు వరకు పెరగవచ్చునని తెలుస్తోంది.

ఆర్థిక మంత్రి శ్రీ కొణిజేటి రోశయ్య శాసనసభలో శ్రీ టి. కృష్ణమ్మ ప్రశ్నకు సమాధానం ఇస్తూ సిమెంటు ప్రేడింగ్ కార్పొరేషన్ సిమెంటును రిజర్వేషన్ క్రిస్టల్ లో టన్నుకు 117-50 లు ధర ఏర్పాటు చేశారని, కృష్ణా సిమెంటు ప్రొడక్ట్సువారు ఇచ్చిన 7 లు ముదరాను లోబడి నాగార్జున సాగర్ ప్రాజెక్టు అధికారులు ఈ ధరనే చెల్లిస్తున్నారని చెప్పారు. ఫారిన్ కార్పొరేషన్ ఇస్తున్న ధర ఎంతో తెలియవలసి ఉన్నదన్నారు.

మరో ప్రశ్నకు సమాధానముగా టన్నుకు 4కి లక్షల సిమెంటు తయారు చేయుటకు ఎల్లాంటి ఇబ్బందులు జరుగలేదనీ డాము యూనిట్ నుండి సుమారు 65 లక్షలు, కాలువల యూనిట్ నుండి సుమారు 02.50 లక్షల ధర ప్రతిపాదన ప్రాజెక్టు అంచనాలు తయారైనాయనీ మంత్రి తెలియజేశారు.

ప్రభుత్వరంగములో పరిశ్రమల అభివృద్ధి వివిధ ప్రాంతాలలో సమంగా జరగాలని 1956 డిసెంబరు 22 వ తేదీన జరిగిన నిర్ణయముగూర్చి ప్రస్తావిస్తూ నక్షత్రమండలం, మెనూరులలో పరిశ్రమల స్థాపన తీసుకొనుటకు సంఘంలో ప్రణాళికా సంఘం తాలూకు సమాజ సంపద విభాగం ప్రతినిధి కలుగుకోవాలనే ప్రతిపాదనను మంత్రి ఆమోదించినదని ముఖ్య మంత్రి తెలియజేశారు.

తిరుపతి, తిరుమలదేవస్థానము

శ్రీ వెంకటేశ్వరస్వామి, పద్మావతి దేవిగార్లు ఎంబాసిడీ ప్లాస్టిక్ పతకములు, ఆప్తములలో బిగించి. ప్లాస్టిక్ కాండుతో, సుమారు 12000 ఇప్పయి చేయుటకు 25-2-60 తేదీనగానీ లేక అంతకు ముందుగానగాని చేరునట్లు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. వివరములకు: ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు టి. టి. దేవస్థానములు, తిరుపతి, తూర్పు జిల్లా వారికి వ్రాయగోరిన మేలని.

సి. అన్నారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

బిడ్డకు తల్లి తరువాత తల్లి కంటిది
గ్రైప్‌నాల్

సౌఖ్యానందములను కోరని వారెవరు? ప్రతీవారూ. బిడ్డసహజాలాంచే తల్లి చేతులులేక గంట మ్రోగించుటకంటే బిడ్డకు ఎక్కువ సంతృప్తికరమైన దేదీ కాని ఇవి ఇంద్రియములకు మాత్రమే ఆనందమును గలిగించును.

అంతర్గత సౌఖ్యానందముల విషయ మేమిటి? వీటిని బిడ్డకు బాగుగా ఇది కలిగించుచున్నది. మీ బిడ్డలకు గల ఆజీర్తి బాధలు, పక్షు వచ్చుచున్నప్పుడు కలిగే నీళ్ల విరేచనములు నహా నివారించుటకు. సౌమ్యమైన గుణకారియగునట్టి మిక్స్చర్ గ్రైప్‌నాల్ వాడండి

జండూ
గ్రైప్‌నాల్
చాలా సౌమ్యమైనది ... చాలా గుణకారి
జండూ ఫార్మసుటికల్ వర్క్సు లిమిటెడ్
గోకలే రోడ్, నార్త్.. బొంబాయి-28

Graphic Z 50A

పాకిస్తులు: మెసర్సు దామోదరి & కంపెనీ, 118, వయనప్పనాయకి వీధి, మద్రాసు-8.
బ్రాంచి: నెం. 159, పాప్పనకొర వీధి, కోయంబుత్తూరు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at the Andhra Patrika Press, 6 & 7 Thambuchetty Street., Madras-1. Editor: S. Sambhu Prasad. Phone: Madras 2544 &21747., Hyderabad 5703.

నాగార్జునసాగర్‌కు సిమెంటు సప్లయి

ధర పెరిగినందున అంచనాలు మారే సూచన

హైదరాబాదు, ఫిబ్రవరి 20: పూర్వం కంటే ఇప్పుడు సిమెంటు ధరలు పెరిగినందున నాగార్జున సాగర్ ప్రాజెక్టు అంచనాలు మరో 3కోటి లక్షలు వరకు పెరగవచ్చునని తెలుస్తోంది.

ఆర్థిక మంత్రి శ్రీ కొణిజేటి రోశయ్య శాసనసభలో శ్రీ టి. కృష్ణమ్మ ప్రశ్నకు సమాధానం ఇస్తూ సిమెంటు ప్రేడింగ్ కార్పొరేషన్ సిమెంటును రిజర్వేషన్ క్రిస్టల్ లో టన్నుకు 117-50 లు ధర ఏర్పాటు చేశారనీ కృష్ణా సిమెంటు ప్రొడక్ట్సువారు ఇచ్చిన 7 లు ముదరాను లోబడి నాగార్జున సాగర్ ప్రాజెక్టు అధికారులు ఈ ధరనే చెల్లిస్తున్నారనీ చెప్పారు. ఫారిన్ కార్పొరేషన్ ఇస్తున్న ధర ఎంతో తెలియవలసి ఉన్నదన్నారు.

మరో ప్రశ్నకు సమాధానముగా టన్నుకు 4కి లక్షల సిమెంటు తయారు చేయుటకు ఎల్లాంటి ఇబ్బందులు జరుగలేదనీ డాము యూనిట్ నుండి సుమారు 65 లక్షలు, కాలువల యూనిట్ నుండి సుమారు 02.50 లక్షల ధర ప్రతిపాదన ప్రాజెక్టు అంచనాలు తయారైనాయనీ మంత్రి తెలియజేశారు.

ప్రభుత్వరంగములో పరిశ్రమల అభివృద్ధి వివిధ ప్రాంతాలలో సమంగా జరగాలని 1956 డిసెంబరు 22 వ తేదీన జరిగిన నిర్ణయముగూర్చి ప్రస్తావిస్తూ నక్షత్రమండలం, మెనూరులలో పరిశ్రమల స్థాపన తీసుకొనుటకు సంఘంలో ప్రణాళికా సంఘం తాలూకు సమాజ సంపద విభాగం ప్రతినిధి కలుగుకోవాలనే ప్రతిపాదనను మంత్రి ఆమోదించినదని ముఖ్య మంత్రి తెలియజేశారు.

తిరుపతి, తిరుమలదేవస్థానము

శ్రీ వెంకటేశ్వరస్వామి, పద్మావతి దేవిగార్లు ఎంబాసిడీ ప్లాస్టిక్ పతకములు, ఆప్తములలో బిగించి. ప్లాస్టిక్ కాండుతో, సుమారు 12000 ఇప్పయి చేయుటకు 25-2-60 తేదీనగానీ లేక అంతకు ముందుగానగాని చేరునట్లు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. వివరములకు: ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు టి. టి. దేవస్థానములు, తిరుపతి, తూర్పు జిల్లా వారికి వ్రాయగోరిన మేలని.

సి. అన్నారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.



ప్రదేశ్ కాంగ్రెస్ నూతనఅధ్యక్షుడు శ్రీ నరోత్తమరెడ్డి

ఆహుజా హత్య కేసు:

జూరీని తప్పుదారిన బెట్టే మాటలు

సెషన్స్ జడ్జి చెప్పినట్లు హైకోర్టు నిర్ణయం

బొంబాయి, ఫిబ్రవరి 18: కరూర్ వైశ్య బ్యాంకు అధ్యక్షుడు హత్యకు సంబంధించిన సెషన్స్ జడ్జి జూరీ కేసు అంశాలను వివరించేటప్పుడు, జూరీని తప్పుదారిలో పెట్టే మాటలు కొన్ని అన్నారని హైకోర్టు రివిజన్ పిటిషన్ కేసు నిర్ణయించింది.

సెషన్స్ జడ్జి ఇచ్చిన తీర్పు ప్రకారం నాగపూర్ జైలులో శిక్ష అనుభవిస్తున్న ఆరోపణ నిరాధారమైనదనీ, వ్యాపారస్తులు ఈ అంశంపై ఉద్రేకపడవలసిన విధ్వంసకర పరిస్థితి ఏర్పడిందనీ జస్టిస్ తులపుల్ మరియు జస్టిస్ పాటిల్ తెలిపారు.

కాంగ్రెసులో తిరిగి ప్రవేశం

పార్టీ కార్యవర్గం ఆమోదం

హైదరాబాదు, ఫిబ్రవరి 19: ఈ మధ్య ఇక్కడ జరిగిన శాసన సభా సభ్యుల సమావేశం నిర్ణయం ప్రకారం ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుడు భూపతి సిద్ధారెడ్డి, కాశీశ్వరరావు శాసన సభా కాంగ్రెసు పక్ష సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు. కాంగ్రెసు పక్ష కార్యవర్గం ఆ రాజీనామాను అంగీకరించింది.

నేడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షతను పార్టీ కార్యవర్గ సమావేశం జరగింది. ఇంతకుముందు స్వతంత్ర పార్టీలో చేరిన శ్రీ కె. పుల్లారెడ్డి, వీరు మరల కాంగ్రెసులో చేర్పుకున్నారు.

వివిధ రైల్వేమండల పరిధుల ఎన్నికలకు అభ్యర్థులనుకూడా పార్టీ కార్యవర్గం నిర్ణయించింది.

ఈ కమిటీల ఎన్నికకు అధ్యక్షులుగా శ్రీయుతులు హరిశ్చంద్ర ప్రసాద్, కె. ఎస్. నారాయణ, లక్కలపూడి శ్రీనివాసు, యం. సత్యనారాయణ రాజు, పి. గోపాలరెడ్డి, యం. ఆర్. అప్పారావులు నిర్ణయింపబడ్డారు.

అధిక వ్యవసాయోత్పత్తికి

అంగబలం వినియోగం

రాష్ట్రాలకు ప్రణాళికా సంఘం సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: వ్యవసాయోత్పత్తిని అధికం చేయడానికి ఉపాధి సౌకర్యాలను పెంచి తద్వారా గ్రామీణుల ఆర్థిక స్తోమతు పెంపొందించడానికి అంగబలాన్ని (జనాభాను) వినియోగించుకు సేందుకు ప్రభుత్వాలు, ప్రణాళికా సంఘంవారు రాష్ట్రాలకు సూచించారు. ప్రతిగ్రామీణ ప్రాంతంలో అంగబలంద్వారా పొందినదగిన పనుల సమగ్ర కార్యక్రమం తయారు చేసుకుని అమలు జరిపాలని ప్రణాళిక సంఘం సూచనకు తత్వర్యం

వ్యవసాయ కమతాలు చిన్నవిగా ఉండటం, అవి కూడా ఒకచోటనే లేక చెల్లాచెదరుగా ఉండటం, ఎక్కువ భాగం వర్షాధారపడి ఉండటం చేత పంటలు సరిగా పండకపోవడం ఈ కారణాలవల్ల గ్రామాలలో ప్రజలకు వ్యవసాయం గిట్టుబాటుకాక ఏటికి ఎడారి పాడుగునా చేతినిండా పనిలేక ఆవస్థపడుతున్నారు. పనిలో పెద్ద నైపుణ్యం లేని కూలీలు పనిలేక నిరుద్యోగులుగా ఉండిపోవలసి వస్తుంది. దీనికితోడు జనాభా విశేషంగా పెరగడం గోరుచుట్టుపై రోకటిపోటులా ఉంది.

గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి సౌకర్యాలను విస్తృతం చేసేందుకు శాస్త్రీయ పద్ధతిన పంచవర్ష ప్రణాళికల ద్వారా అమలు జరపదలచిన ముఖ్య కార్యక్రమాలు—నవీన పద్ధతులద్వారా పాంద్ర వ్యవసాయం, మిశ్రమ వ్యవసాయం. గ్రామీణ ఆర్థిక స్థితిని, పొగుచున్న ఉంటే పట్టణాలవైపుకు తిగటు అనుబంధం చేయడం. అనేక రకాల చిన్న పరిశ్రమల ద్వారా గ్రామాలలో వృత్తివ్యవస్థను వికేంద్రీకృతం చేయడం ఇత్యాది.

మనవ్యబలాన్ని సద్వినియోగం చేసుకోడానికి ప్రతిగ్రామ ప్రాంతాలలోనూ, పనులకు సంబంధించిన సమగ్ర కార్యక్రమాన్ని వేసుకొని అమలు జరుపుకోవాలనీ ప్రణాళికా సంఘం సూచించింది.

రాష్ట్రప్రభుత్వాల సిబ్బందికి ఇళ్లు

కేంద్రంచే మరో 80 లక్షలు మంజూరు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: రాష్ట్ర ప్రభుత్వాల సిబ్బందికి ఇళ్లు కట్టించే పథకంగుకు కేంద్రప్రభుత్వం మళ్ళీ 81.40 లక్షల రూపాయలు మంజూరు చేసింది.

ఇట్లా సిబ్బందికి ఇళ్లు కట్టించే కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ సహా రాష్ట్రాలు నిర్వహిస్తున్నాయి. ఈమధ్య కేంద్రం ఈ రాష్ట్రాలకు 82 లక్షలు మంజూరు చేసివుంది.

ఆయా రాష్ట్రాలకు ఇప్పుడు కొత్తగా మంజూరైన అప్పు, మొత్తం ఈ పథకానికి కేటాయించిన అప్పు వివరం ఇట్లావుంది:

ఆంధ్రప్రదేశ్-13.70 లక్షలు; 40.15 లక్షలు. బీహార్-5 65 లక్షలు; 17.85 లక్షలు. కేరళ-5.65; 17.85. మధ్యప్రదేశ్-28.60; 89 60. మద్రాస్ 8.4; 26.77 మైసూరు-4 80; 15 10. ఒరిస్సా-5 64; 17 85 రాజస్థాన్-5 64; 15 85. పశ్చిమ బెంగాల్-4 2; 13 28

డేనిష్ ప్రధాని మృతి

కోపన్‌హాగన్, ఫిబ్రవరి 19: డేనిష్ ప్రధానమంత్రి హెచ్. సి. హాన్సెన్ నిన్న రాత్రి మరణించారని అధికార ప్రకటన వెలువడింది. వయస్సు 48 సంవత్సరాలు. చాలా కాలంగా ఉన్నటి తీవ్ర కాలేయంతో - ఇబ్బందిగా వుండి రాత్రి మరణించారు.

చౌకు ప్రధాని ఆహ్వానం:

కొద్దిమంది 'అమెరికన్ భక్తులు' మినహా నెహ్రూకు పూర్తిమద్దతు

చర్చలకంటె గత్యంతరం లేదు: లోక్‌సభలో చర్చలధోరణి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: రాష్ట్రపతి ప్రసంగంపై లోక్‌సభలో అయిదు రోజులుగా జరుగుతున్న చర్చలో పాల్గొంటున్న వారంతా నేడు ఒక్కటిగా పాల్గొన్నారు. ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, రేపు సోమవారం నాడు ఈ చర్చకు సమాధానం ఇస్తారు.

చైనాలో డిల్లీకి రావలసినదిగా చైనా ప్రధాని శ్రీ చౌఎన్‌లైకి పంపిన ఆహ్వానాన్ని ఒక్క కాంగ్రెసువారి కొద్దిమంది ప్రతినిధులుగూడా సమర్థించారు. చైనా దురాక్రమణను ఖండించనందుకు గాను శ్రీ భగవాన్ దీనిమీద (కాం) కమ్యూనిస్టుపారిని విమర్శించారు. కమ్యూనిస్టుల దేశభక్తి అనుమానాస్పదమైనదని కొందరు వక్తలు చాలాసార్లు గట్టిగా వ్యవహరించినా - సీపీఐ మరో కాంగ్రెసు పక్షమేనని శ్రీ సుబ్బయ్య అంబళం ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

మిగతా లు, ఇతరపార్టీలకు కలగలుపు జట్టుప్రదర్శనం అయినట్లు ముజువు కాకపోవడం వల్ల దక్షిణ ఆహారమండలాన్ని రద్దుజేయాలని శ్రీ వి. రామిరెడ్డి సూచించారు. గత కొద్దిసంవత్సరాలుగా కోలాలను, పారిశ్రామిక కార్మికుల వేతనములు అంతర్భావ్యత పెందలేదనీ కార్మికులు పడుతున్నారనీ ప్రభుత్వం కేటాయిస్తున్నట్టుగా, బోనస్సును మేనేజరు, ప్రభుత్వోద్యోగుల ఖర్చు మూలంగా కార్మికులకు తగిన్నన్ని సౌకర్యాలు లభించడంలేదని శ్రీ డి. పి. యాదవ్ (కాం-బీహార్) తెలియజేశారు.

శ్రీ ఎ. వి. ఘురే మాట్లాడుతూ ఎవరో కొద్దిమంది "అమెరికన్ భక్తులు" మినహాయిస్తే చైనా ప్రధాని పంపిన ఈ ఆహ్వానంతో నెహ్రూ యొక్క చైనా విధానంలో దేశం యావత్తూ ఆశతో ఉన్నదని స్పష్టం చేశారు. రాయబారాలను ప్రతిఘటిస్తున్నవారు ఈ చైనా భారత వివాదాన్ని పరిష్కరించే యుద్ధంలోకి లాగజూస్తున్నారన్నారు.

భారత పాకిస్తాన్ల సమిష్ట రక్షణకు ప్రతిఘటన

భారత పాకిస్తాన్ల మధ్య సమిష్టి రక్షణను గురించిన ప్రతిపాదనను కొద్దిమంది కాంగ్రెస్ పక్షాలు నిన్నటి చర్చలో పూర్తిగా ప్రతిఘటించారు.

అది 'అర్థం పర్థం లేని అద్భుత కల్పన' అని శ్రీ బ్రజేశ్వర్ ప్రసాద్ అభివర్ణించారు.

శ్రీ చౌ ఎన్ లై పంపిన ఈ ఆహ్వానం భారత విధానానికి వ్యతిరేకమని శ్రీ యస్. యన్. ద్వివేది (పి. యస్. పి.) డా. రాం సుభగ్ సింగ్ గట్టిగా వాదించారు.

అయితే ఇద్దరు స్వతంత్ర పక్షాలు శ్రీయుతులు ఆర్. కె. ఖాదిల్‌కర్, నిబ్బన్‌లాల్ సక్సేనా, పండిత బజ్ నారాయణ్ బ్రజేష్ (హిందూ మహాసభ) గారలు మాత్రం ఈ ఆహ్వానంలో తప్పేమీ కనిపించటం లేదన్నారు. చైనా ప్రధాని ఢిల్లీకి వచ్చినప్పుడు ఎవరైనా వ్యతిరేక ప్రదర్శనలు జరిపితే అది 'జాతీయ వ్యతిరేక నిర్ణయ' కొందల దని శ్రీ సక్సేనా హెచ్చరించారు. ప్రస్తుత పరిస్థితులలో చర్చలకంటే గత్యంతరం లేదని పండిత బ్రజ్ నారాయణ్ అన్నారు.

ఈ చర్చలు సమస్యా పరిష్కారం కాకపోతే 'ఇప్పుడిక తప్పనిసరిగా మిగ్గుల్ని యుద్ధరంగంలో కలుసుకోవలసి వస్తుంది' అని చైనాను చెప్పవలసినదిగా ప్రజలు ప్రధాన మంత్రిని కోరవలసి ఉంటుందని శ్రీ బ్రజేష్ తెలిపారు.

భద్రాచల ఆలయ ఉద్ధరణ సంఘం

పోషకుడుగా వుండేందుకు ముఖ్యమంత్రి అంగీకారం

హైదరాబాదు, ఫిబ్రవరి 18: భద్రాచలంలోని రామాలయమును పునరుద్ధరించి అభివృద్ధి గావుటకు, అందు నిమిత్తము విరాళాలు, చందాలు వసూలు చేయుటకు రాష్ట్రప్రభుత్వము ఏర్పాటు చేసిన సంఘమునకు ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు పోషకులుగా వుంటారు.

శ్రీ భద్రాచల సీతారామాలయ పునరుద్ధరణ సంఘము' అనే పేరు సంఘమునకు ధర్మదాయశాఖ మంత్రి శ్రీ కిలారి చంద్రమౌళి అధ్యక్షులుగా వుంటారు. శ్రీ సి. కోటేశ్వరరావును కార్యదర్శిగనూ, కోశాధికారిగనూ నియమించారు.

సభ్యులపేర్లు: శ్రీయుతులు టి. వి. రాఘవయ్య, జి. ఎస్. రాజు, మాజేటి రామమోహనరావు, టి. జాలయ్య, సి. హనుమయ్య, ఏకా ఆంజనేయులు, యార్లగడ్డ రామనాథబాబు, ఎం. హరీంద్రప్రసాద్, సి. హెచ్. వి. పి. నూర్జిరాజు, రేచాల లక్ష్మీనరసారెడ్డి, మేడా రామయ్యచెట్టి, ఎం. రమణారెడ్డి, కశిరెడ్డి వెంకటరెడ్డి, పేరాల కొండయ్య, పి. వి. సుబ్బారెడ్డి, ద్విభాష్యం సూర్యనారాయణమూర్తి (తూర్పు గోదావరి), వాయుపూడి బాబూరావు (కాకినాడ), ఎస్. కె. పి. కె. సత్యనారాయణరావు (కపిశేశ్వరపురం), పెండావంకటనారాయణ (కాకినాడ), రాజాగోవిందరావులాల్ పిట్టీ (హైద్రాబాద్), బంకలాల్ బద్రీ (హైదరాబాదు), బూరుగుపల్లి ఈశ్వరయ్య (హైదరాబాద్), బి. శంకరలాల్ (హైదరాబాద్), ఎస్. సత్యనారాయణగుప్త (సికింద్రాబాద్), శ్రీమతి రాణీపరశాదేవి (వనపర్తి) సికింద్రాబాద్, ఆర్. యస్. నాయక్ (హైదరాబాద్), శ్రీమతి ఎ. కె. నాయుడు (హైదరాబాద్), శ్రీమతి ఎల్. ఎన్. గుప్త (హైదరాబాద్), శ్రీజ కొ వెంకటరావు (ఖమ్మం), శ్రీమతి వాణీ రమణారావు (భద్రాచలం), శ్రీ కోట్టెటి హరిదాసులు (బెంగుళూరు). శ్రీ వై. వెంకటేశ్వరరావు (వరంగల్లు), శ్రీ జి. జగ్గారావు (చాట్ల నరసింగపురం.)

అవసరమైతే మరికొంతమందిని సభ్యులుగా చేర్చుకొనుటకు ఈ సంఘానికి అధికారం వుంది. ఫిబ్రవరి 17 నుండి నాలుగు నెలల్లో నిధి వసూలును పూర్తిచేయాలని సంఘంవారు అనుకుంటున్నారు. అభ్యర్థునిచే వ్రాతపూర్వకముగా అధికారం పొందిన వారిద్వారా మాత్రమే వసూళ్లు జరుగుతాయి.

మంత్రుల పర్యటన

హైదరాబాదు, ఫిబ్రవరి 16: రాష్ట్ర ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి ఫిబ్రవరి 22 వ తేదీ సాయంత్రం 5 గంటలకు బయలుదేరి యాదగిరిగుట్టకి, అక్కడినుండి వెళ్ళి అదేరోజు రాత్రి హైదరాబాదుకు తిరిగివస్తారు.

ఆయన మార్చి 4 వ తేదీ మధ్యాహ్నం విశాఖపట్నం బయలుదేరి కొత్తఢిల్లీ వెళతారు. అచ్చట జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో పాల్గొని మార్చి 7 వ తేదీ మధ్యాహ్నం హైద్రాబాదుకు తిరిగి వస్తారు.

రాష్ట్ర ఆహారశాఖా మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి 18 వ తేదీ సాయంత్రం 4 గంటలకు బయలుదేరి ఘనపురం (వరంగల్ జిల్లా) వెళతారు. తిరిగి అదేరోజు రాత్రికి హైదరాబాదు చేరుకుంటారు.

హెచ్చరిక

వాయిలేదా తెలుగు, చాకిరేవు పల్లిలో వుండు కొండెడిగారి కుటుంబ గడ్డ వారసులు ఇక్కడి తండ్రి. అతనికి 80 సంవత్సరములు వయస్సు మీరినది. వద్దాస్తులు వల్ల అతనికి మతిస్థిమితము కలిగి స్వాధీనములో లేదు. గావ అతనివల్ల ఎవరుగాని, ప్రలోభాలు దానాదిక్రయములు వాసకొన్నా అవి చెల్లవు.

కొండెడ్డిగారి వెంకటెడ్డి,
చాకిరేవుపల్లి.

వధువు కావలెను

ఆస్తిపాస్తులు కలిగి సంపాదనలోనున్న 23 పంటిల వయస్సుగల బ్రాహ్మణ కన్య, పిగిపాటిశాఖకు చెందిన అందమైన ఆంధ్ర యువకునకు అగ్రహారాలు నుంచి వివాహమునకు కన్యకావలెను. పరిరళాభులవారు కూడ దరఖాస్తు చేయవచ్చును. తమ దరఖాస్తులతో అధునిక మైన ఫోటో జాతక చక్రము కూడ జత పరచి పంపుట ముఖ్యము. బాక్సు నెం. 624 C/o ఆంధ్రపత్రిక, మద్రాసు-1.

మీ స్వగృహమే! .... తప్పకరండి!
శ్రీ వెంకటేశ్వర లంచ్ హోమ్
భోజన, విశ్రాంతి భవనము
హైదరాబాదు, సికిందరాబాదు మధ్యగా, సెక్రటేరియట్, అశోకా టెంటు జనరల్ ఆఫీసులకు సమీపముగా నున్నది.
సెక్రటేరియట్ రోడ్, ఫోన్: 34217 హైదరాబాద్ (A P.)
Saba—



Prabhat, Delhi.

సోల్ ఏజెంటు:
మెసర్సు: జె. పి. గుప్తా & సన్సు, సైదాబాద్ సాహీ రోడ్, హైదరాబాద్

సారిడన్ నొప్పిని త్వరితముగ మరియు నిరపాయముగ పోగొట్టును!

నొప్పులతో అవసరముగా బాధపడకండి. ఏమాత్రం రోజంతా సారిడన్ వాడితే మీకు త్వరితముగ ఉపశమనము కలుగుతుంది!

సారిడన్‌లో హాని కలిగించే మందులు తేర్పబడలేదు. కనుక అది గుండెను లేక జీర్ణశక్తిని పాడుచేయలేదు. దానిలోని మందులు ప్రత్యేకమైన కలయిక వలన అది మూడు విధములుగా అద్భుతమైన పనిచేస్తుంది — నొప్పిని పోగొట్టును, విశ్రాంతి నిచ్చును మరియు నవోత్సాహము చేకూర్చును!

తలనొప్పులు, ఒళ్లు నొప్పులు, వంటినొప్పి మరియు యితర మామూలు నొప్పులనుండి త్వరితముగ ఉపశమనము పొందుటకు నిరపాయముగ నొప్పి పోగొట్టే సారిడన్ వాడండి!



ఒకే ఒక బిళ్ల చాలును
ఒక బిళ్ల వెం 12 నయా పైసలు

- సారిడన్ పరిశుభ్రమైన కాగితములో చేతితో కాకపడకుండా ప్యాకుచేయబడినది
- సారిడన్ బిళ్ల వెం 12 నయా పైసలు మాత్రమే
- దాని సమయములో ఒక సారిడన్ బిళ్ల పెద్దవారికి పూర్తి మోతాదు

ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాట్సన్ లిమిటెడ్

JWT VT. 89

THY-3 TEL.

మాకు హమామ్ ఇష్టము... అని అందరూ అంటున్నారు



మృదువైన, మెత్తని, నునుగు..
దాని మార్దవ కరమైన సుఖమునకు ధన్యవాదాలు
అది పరిశుభ్రపరచుచూ హాయిని గలిగించును...
హమామ్ వాడుటకు చాలా మంచిది మరియు పరిమళమైనది!
చాలా కాలము నిలవుండును...
అది చాలా పొదుపైనది!

కుటుంబమంతటికీ హమామ్ ఇష్టము

హమామ్
హాయిగాను పరిశుభ్రమైన సువాసనగాను వుండండి

అది టాటా ఉత్పత్తి - కనుక అది మంచిది అని మీకు తెలియును